రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహారి
	శుక్రవారం	శనివారం
కర్నూలు	6:35	4:54
నంద్యాల	6:31	4:54

ఏమయ్యారో..?



కిరాయి హంతకులు 44 మంది

కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు పోలీస్ సబ్ డివిజన్‌లో 38 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఆదోని సబ్ డివిజన్ పరిధిలో ఒక కిరాయి హంతకుడు ఇస్వీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాడు. ఇతనిపై ఏడు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో 20 మంది కిరాయి హంతకులు ఉండగా.. నాగులాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, కోడుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో, కర్నూలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరు, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏకంగా ఏడుగురు ఉన్నారు. వీరిలో ఓ ఇద్దరు కిరాయి హంతకులపై పదికి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు, ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కిరాయి హంతకుడు ఉన్నారు. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో, ఆస్పరి పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, చిప్పగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, దేవనకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు, జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు, క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు, మద్దికెర పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు, పత్తికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరు ఉన్నారు. అలాగే ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో గోనెగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు, ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 మంది కిరాయి హంతకులపై 2 నుంచి 3 కేసులు ఉండగా.. పది మంది కిరాయి హంతకులపై నాలుగుకు పైగా కేసులు, ఏడుగురు కిరాయి హంతకులపై 9 దాకా కేసులు ఉన్నాయి.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



మా పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఉన్న రౌడీషీటర్లందరికీ కౌన్సెలింగ్ ఇస్తున్నాము. వారి కదలికలపై నిఘా పెట్టాం. రౌడీషీటర్లందరూ సత్ప్రవర్తనతో మెలగాలి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ముందుగా సమాచారం ఇవ్వాలి. ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటాం.

-శ్రీధర్, సీఐ, కర్నూలు తాలుకా

- రౌడీ షీటర్ల కదలికలపై నిఘా కరువు
- తూతూ మంత్రంగా కౌన్సెలింగ్
- జిల్లాలో కిరాయి హంతకులు 44, రౌడీషీటర్లు 1,290
- వీరి కదలికలపై నిఘా ఉందా?

కర్నూలు క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రౌడీ షీటర్లు, కిరాయి హంతకులపై నిఘా కరువైంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలి. వారి కదలికలపై తరుచూ నిఘా ఉంచాలి. రెండు వారాలకోసారైనా వారి ఇళ్లకు వెళ్లి తనిఖీలు చేయాలి. రౌడీషీటర్ల సమాచారం కోసం ఇన్‌ఫార్మర్లను నియమించుకుని వివరాలు రాబట్టాలి. ఇదీ పోలీసు శాఖ పని. కానీ జిల్లాలో నాలుగేళ్ల నుంచి రౌడీషీటర్ల కదలికలపై నిఘా కరువైంది. పోలీసుల భయం లేకపోవడంతో వారి అరాచకాలకు అడ్డూ లేకుండా పోయింది. సాధారణ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు. స్టేషన్ పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపులే కుండాపోతోంది. ఇటీవల రౌడీషీటర్లు, కిరాయి హంతకులు అసలు ఎక్కడున్నారో కూడా పోలీసు శాఖ గుర్తించలేకుండా పోయింది. శరీన్‌నగర్‌లో టీడీపీ నాయకుడు సంజన్న హత్య కేసు ఘటనతో పోలీసులు కొంత అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. అయితే మట్కా కేసులు, పేకాట కేసుల్లో రౌడీషీట్లు ఓపెన్ చేసిన వారికి మాత్రమే కొందరినీ పిలుస్తూ తూతూ మంత్రంగా కౌన్సెలింగ్ ఇస్తున్నారు. కొంత మంది పోలీసు అధికారులకు నెల నెలా మామూళ్లు ముట్టచెప్పుతుండటంతో కొంత మంది కౌన్సిలింగ్‌కు రౌడీషీటర్లు స్టేషన్లకే రావడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంజన్న హత్య కేసులో ప్రధాన ముద్దాయి అంజిని గతంలో స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ కూడా ఇవ్వలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో నిందితుడు అంజిని అడ్డుగా పెట్టుకుని గతంలో పని చేసిన ఒకరిద్దరు పోలీసు అధికారులు భారీ ఎత్తున అక్రమాదాయానికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లా వ్యాప్తంగా 1058 మందిపై మూడు కేసులు, 172 మందిపై నాలుగుపైగా కేసులు, 35 మందిపై ఏడుకు పైగా కేసులు, 27 మందిపై పదికి పైగా కేసులు ఉన్నాయి. పదికి పైగా కేసులు ఉన్న వారిలో హాళగుంద పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు ఉన్నారు. కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో బెళగల్ పోలీస్ స్టేషన్‌లో 23 మంది, కర్నూలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 48 మంది, కోడుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 46 మంది, కర్నూలు టూటౌన్ పరిధిలో 36, త్రీటౌన్ పరిధిలో 28, ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మంది ఉన్నారు. కర్నూలు సబ్ డివిజన్ పరిధిలో 389 మంది రౌడీషీటర్లపై మూడు కేసులు దాఖలయ్యాయి. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో 240 మందిపై మూడు కేసుల చొప్పున ఉన్నాయి. అలాగే ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో 298, ఆదోని సబ్ డివిజన్ పరిధిలో 131 మందిపై మూడు కేసులు దాకా ఉన్నాయి.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు (ఫైల్)

సబ్ డివిజన్ల వారీగా రౌడీషీట్లు

ఆదోని	160
కర్నూలు	460
పత్తికొండ	310
ఎమ్మిగనూరు	360
మొత్తం	1,290

అత్యధికంగా కేసులు ఉన్న స్టేషన్లు

కర్నూలు	
ఫోర్త్ టౌన్	127
కౌతాళం	103
ఆస్పరి	74
కర్నూలు	
తాలుకా	73
కోసిగి	71
ఓర్వకల్లు	62
ఆదోని	
వన్‌టౌన్	62
మొత్తం	572

రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టాం



ఓర్వకల్లు, ఉలిందకొండ, నాగులాపురం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉండే రౌడీషీటర్లందరికీ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నాము. ఓర్వకల్లులో ఉండే రౌడీషీటర్ శివపై ప్రత్యేక నిఘా ఉంచాము. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. రౌడీయిజం చేసినా, బెదిరింపులకు దిగినా పీడీ యాక్టు నమోదు చేసేందుకు వెనుకాడం.

- చంద్రబాబు నాయుడు, సీఐ, కర్నూలు రూరల్

జడ్పీ కోఆప్షన్ సభ్యుడిగా ఇలియాజ్



కలెక్టర్‌కు నామినేషన్ పత్రం అందజేస్తున్న ఇలియాజ్ ఖాన్

ఎన్నిక ఏకగ్రీవం

కర్నూలు న్యూసిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడిగా నంద్యాల జిల్లా వెలుగోడుకు చెందిన ఎం. ఇలియాజ్ ఖాన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. గురువారం జిల్లా పరిషత్ పరిపాలన భవనంలో కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి పి.రంజిత్ బాషా సమక్షంలో ఎన్నిక ప్రక్రియ కొనసాగింది. వెలుగోడుకు చెందిన ఇలియాజ్‌ఖాన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా ఆయన ఏకగ్రీవంగా ఎంపికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం డిక్లరేషన్ ఫారం అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు. గత సంవత్సరం వెలుగోడుకు చెందిన కో ఆప్షన్ సభ్యుడు సులేమాన్ మరణించడంతో ఎన్నికలు నిర్వహించారు. మెజార్టీ జడ్పీటీసీలు వైసీపీకి చెందిన వారు కావడం, మిగిలిన వారు ఎవరూ కూడా నామినేషన్ వేయకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సీఈఓ జి.నాసరరెడ్డి, డిప్యూటి సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, జడ్పీటీసీలు హాజరయ్యారు.

- తుగ్గలి ఎంపీపీగా రచ్చపాటి రామానుజమ్మ(వైసీపీ), వెల్దుర్తి ఎంపీపీగా డి.లక్ష్మీదేవమ్మ(వైసీపీ), క్రిష్ణగిరి కో ఆప్షన్ సభ్యుడిగా షేక్ చిన్నషాలు ఎన్నికయ్యారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి వెల్లడించారు.

పెరిగిన పత్తి ధర

క్వింటా గరిష్ఠంగా రూ.7,712



విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడులు

ఆదోని అగ్రికల్చర్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి ధరలు గురువారం పెరిగాయి. పత్తి క్వింటా గరిష్ఠంగా రూ.7,712 పలికింది. గత వారంతో పోల్చితే క్వింటాకు రూ.300 పైగా ధర పెరిగింది. ఉగాది పండుగ ముందు ధరలు పెరగడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతులు 90 శాతం పత్తి దిగుబడులు విక్రయించుకున్నారు. గురువారం 557 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.4,700, గరిష్ఠ ధర రూ.7,712, మధ్యధర రూ.7,385 పలికింది.

పత్తికొండ జైలును సందర్శించిన జిల్లా న్యాయాధికారి

పత్తికొండ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ పట్టణంలో గురువారం కోర్టు, సబ్ జైలును జిల్లా న్యాయాధికారి కబర్ది సందర్శించారు. గురువారం పత్తికొండకు వచ్చిన ఆయన నేరుగా జిల్లా కోర్టుకు వెళ్లారు. న్యాయాధికారి మాట్లాడుతూ పత్తికొండలో సబ్‌కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, న్యాయవాదులు న్యాయాధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సబ్ జైలును సందర్శించి అక్కడ ఖైదీల వసతులపై ఆరా తీశారు. జిల్లా న్యాయాధికారి వెంట న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి, డా.వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయాధికి కబర్ది

లీజుకు టూరిజం ప్రాజెక్టు

కర్నూలు న్యూసిటీ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల పరిధిలోని జగన్నాథగట్టు(లక్ష్మీపురం) వద్ద నిర్మించిన ఏపీ టూరిజం ప్రాజెక్టును లీజుకు ఇవ్వనున్నట్లు జిల్లా పర్యాటక అధికారి విజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా డార్మిటరీ, పార్క్, కెఫిటేరియా, టాయిలెట్ బ్లాక్, సెక్యూరిటీ గార్డ్, ప్రవేశ రుసుము వసూలు చేసుకునేందుకు 10 సంవత్సరాల కాలపరిమితి ఉంటుందన్నారు. ఏప్రిల్ 1 సాయంత్రం 4 గంటల లోపు టెండరు దర ఖాస్తులను కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తు ఏపీ టూరిజం అథారిటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇటీవల టెండరు గడువు 17 నుంచి 23 వరకు ఉండేదని దాని గడువు పెంచినట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 63099 42034, 82477 04152 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

జాయింట్ కలెక్టర్ నవ్య



మాట్లాడుతున్న డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి జేసీ డా.బి.నవ్య

కర్నూలు అగ్రికల్చర్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో పాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జి నవ్య పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని డీసీసీబీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జనసభ సర్వసభ్య సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు వాటికి అవసరమైన బడ్జెట్‌కు సంబంధించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సంఘాల్లో కంప్యూటీకరణ వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో విజయకుమార్, జీఎం రామాంజనేయులు, డీజీఎంలు ఉమామహేశ్వర రెడ్డి, నాగిరెడ్డి, సునీల్ కుమార్, ఏజీఎం త్రినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ సరిహద్దులు గుర్తింపు

- సర్వే చేసి.. పిల్లర్లు పాతిన ఇంజనీర్లు
- ఆక్రమణదారులపై వేటుపడేనా..?



కల్లూరు మండలం పందిపాడు వద్ద హంద్రీనది సరిహద్దులు గుర్తించి సరిహద్దు పిల్లర్లు పాతుతున్న అధికారులు, సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కర్నూలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలో హంద్రీనది అక్రమణలపై జలవనరుల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. ఎట్టకేలకు సరిహద్దులు గుర్తించి రాళ్లు పాతుతున్నారు. నది అక్రమణదారులపై వేటు పడుతుందా..? అన్న చర్చ జోరుగా సాగుతోంది. పత్తికొండ మండలం పందికోన కొండల్లో ఒక పాయగా, చిన్నహుల్తి ఎగువన మరో పాయ (వంక)గా ప్రవహించే హంద్రీనది దేవనకొండ మండలం అలారుదిన్నె సమీపంలో సంగమమై కర్నూలు నగరం జొహరాపురం బిడ్జి దిగువన తుంగభద్ర నదిలో కలుస్తుంది. తుంగభద్రకు కీలకమైన ఉప నది ఇది. కర్నూలు నగరం మధ్యలో 5.40 కి.మీలు ప్రవహించే ఈ నది వివిధ ప్రాంతాల్లో 200 నుంచి 300 మీటర్ల వెడల్పు ఉండాలి. గరిష్ఠ వరద ప్రవాహ అంచుల (మ్యాగ్జిమమ్ ఫ్లడ్ లెవల్-ఎంఎఫ్ఎల్) నుంచి 50 మీటర్లు (150 అడుగులు) వరకు నదీగడ్డ వెడల్పు (బఫర్ జోన్) ఉంటుందని జలవనరుల శాఖ ఎఫ్ఆర్ఎల్ డివిజన్ ఇంజనీర్లు తెలిపారు. ఎంఎఫ్ఎల్ లెవల్ దాటి వరద వచ్చినా ఊళ్లు, పొలాలు మునిగిపోకుండా నదీ తీరం వెంబడి 50 మీటర్లు బఫర్ జోన్ ఉంటుందని ఇంజనీర్లు తెలిపారు. రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు. కల్లూరు రెవెన్యూ గ్రామం ఖాతా నంబరు 20000512 కింద సర్వే నం.422-ఎ2, 424-ఏ3, 470-బి, 470-సి, 470-ఇ3, 498-ఏ1బి, 533-ఏ1, 770-ఎఫ్1 పరిధిలో 201.7125 ఎకరాలు, సర్వే నంబరు 470-బి పరిధిలో 49.0925 ఎకారాలు ప్రభుత్వ భూమిగా చూపారు. అయితే పందిపాడు నుంచి జొహరాపురం వరకు పలుప్రాంతాల్లో నది ఒడ్డును అక్రమించి నిర్మాణాలు చేపట్టారు. 2007, 2009లో హంద్రీనదికి వరదొచ్చి కాలనీలో ముంపునకు గురై భారీ నష్టం చవిచూడాల్సి వచ్చింది. వరదొస్తే కాలనీలకు కాలనీలు ముంపునకు గురవుతుండడంతో రక్షణ గోడ (ప్రొటెక్షన్‌వాల్) నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇచ్చింది. సర్వేకు వెళ్లిన అధికారులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. 270 పైగా ఆక్రమణలు గుర్తించి నోటీసులు ఇచ్చామని కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అంటున్నారు. దేవానగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిల్డర్ ఒకరు హంద్రీ నది బఫర్‌జోన్‌ను అక్రమించి ప్రహరీ నిర్మించారు. అంతటితో ఆగకుండా భవనాలు నిర్మించేసి యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హంద్రీ అక్రమణలపై ఆంధ్రజ్యోతి పలుమార్లు వెలుగులోకి తెచ్చింది. స్పందించిన జలవనరుల శాఖ ఎఫ్ఆర్ఎల్ డివిజన్ ఈఈ నారాయణరెడ్డి, డీఈఈ రామకృష్ణలు సరిహద్దు గుర్తించి.. రాళ్లు పాతేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ప్రభుత్వం నిధులు ఇవ్వడంతో సరిహద్దు రాళ్లు తీసుకొచ్చారు. జాయింట్ కలెక్టర్ నవ్య ఆదేశాల మేరకు కల్లూరు మండలం సర్వేయర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. గురువారం పందిపాడు నుంచి ఇరిగేషన్ ఎఫ్ఆర్ఎల్ డివిజన్ ఈఈ నారాయణరెడ్డి, డీఈఈ రామకృష్ణ, ఏఈఈ పొట్టెప్ప, సర్వేయర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వే చేసి సరిహద్దు రాళ్లు నాటే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కల్లూరు, కర్నూలు నగరం పరిధిలో రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వాస్తవ విస్తీర్ణం గుర్తించి సరిహద్దు రాళ్లు నాటుతారా..? ఆక్రమణలు తరువాత కుచించుపోయిన నది విస్తీర్ణం ఎంత ఉందో.. అక్కడికే కొలతలు వేసి సర్వే రాళ్లు నాటుతారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమణలు గుర్తించి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే ఎన్నో దశాబ్దాల తర్వాత నదీసరిహద్దులు గుర్తింపు సర్వేలు చేపట్టడమే కాకుండా పక్కాగా సిమెంట్ పిల్లర్లు ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



పిల్లర్లు పాతుతున్న సిబ్బంది

ఇంజనీర్లపై తేనెటీగల దాడి

- నీరు-చెట్టు పనుల్లో భారీ అక్రమాలు
- తనిఖీకి వెళ్లిన విజిలెన్స్ బృందంపై తేనెటీగల దాడి

కర్నూలు/ వెల్దుర్తి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలం రామకృష్ణాపురంలో నీరు-చెట్టు పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలపై క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందంపై గురువారం తేనెటీగలు దాడి చేశాయి. ఈ ఘటనలో అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏఈఈ క్రిష్ణప్రియ, క్రిష్ణగిరి మైనర్ ఇరిగేషన్ ఏఈఈ రవి నాయక్, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ మనోజ్‌కుమార్, గాజులదిన్నె ప్రాజెక్టు కోడుమూరు సబ్ డివిజన్ ఏఈఈ నారాయణ, కర్నూలు ఇరిగేషన్ సర్కిల్ ఏఈఈ ఆనంద్‌బాబులు గాయపడ్డారు. వీరిలో క్రిష్ణప్రియ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో వీరు చికిత్స పొందుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాలో మైనర్ ఇరిగేషన్, కేసీ కెనాల్ పరిధిలో రూ.కోట్ల విలువైన చెక్‌డ్యామ్ నిర్మాణాలు, పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లింపులు ఆపేసింది. కొందరు కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారు. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇదే అదనుగా భావించిన వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కొందరు కుమ్మక్కై, భారీ ఎత్తున భోగస్ బిల్లులు అప్‌లోడ్ చేసి నిధులు స్వాహా చేసినట్లు తెలిసింది. డోన్, బేతంచర్ల, వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఆదోని, ఆస్పరి, పత్తికొండ మండలాల్లో దాదాపు రూ.11.80 కోట్లు విలువైన 138 పనులు చేయకపోయినా...చేసినట్లు రికార్డులు సృష్టించి ప్రజాధనం స్వాహాకు కుట్రపన్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో పనిచేసిన కొందరు ఇంజనీర్లు తాము ఈ పనులు చేయలేదని, తమ పేరిట ఫోర్జరీ సంతకాలతో బిల్లులు చేసుకుంటున్నారని ఫిర్యాదులు చేయడంతో నిగ్గు తేల్చమని ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. అందులో భాగంగానే విజిలెన్స్ ఎస్పీ చాముండేశ్వరి నేతృత్వంలో విచారణ చేపట్టారు. విజిలెన్స్, ఇంజనీర్ల బృందం వెల్దుర్తి మండలం రామకృష్ణాపురం గ్రామంలో చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిచేందుకు వెళ్లగా...అక్కడే మర్రిచెట్టుపై ఉన్న తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడి చికిత్స పొందుతున్న ఇంజనీర్లను విజిలెన్స్ ఎస్పీ చాముండేశ్వరి పరామర్శించారు.



ఏఈఈ క్రిష్ణప్రియ



మనోజ్‌కుమార్



రవి నాయక్



ఆనంద్‌బాబు

దీపం-2 అమలులో నాలుగో స్థానం

- ఈ-కేవైసీ పూర్తిగా ఉచితం
- ఎవరూ డబ్బు చెల్లించవద్దు
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



కర్నూలు కలెక్టరేట్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం-2 పథకం అమలులో కర్నూలు జిల్లా నాలుగో స్థానంలో నిలిచిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్ వెల్లడించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో రేషన్‌కార్డులోని సభ్యులకు ఈకేవైసీ చేయించాలంటే ఒక్కొక్కరికి రూ.50 చొప్పున కొందరు రేషన్‌డీలర్లు వసూలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-కేవైసీ పూర్తిగా ఉచితమని, అలా ఎవరైనా డబ్బు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ సమస్యలపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్‌తో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్రశ్న: రేషన్‌కార్డులోని సభ్యులు ఈకేవైసీ చేసేందుకు రేషన్‌డీలర్లు ఒక్కొక్కరికీ రూ.50 వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి?

డీఎస్‌వో: రేషన్ కార్డులోని సభ్యులు ఈకేవైసీ చేసేందుకు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా రుసుం చెల్లించాలని అడిగితే ఫిర్యాదు చేయాలి. కార్డుదారుల ఫిర్యాదు మేరకు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వారిపై చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: రేషన్‌కార్డు సభ్యుల ఈకేవైసీ చేయకపోతే కార్డు తొలగిస్తారని ప్రచారంలో ఉంది. ఇది వాస్తవమా..?

డీఎస్‌వో: గత వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్లు హౌసింగ్ మ్యాపింగ్ చేశారు. హౌసింగ్ మ్యాపింగ్ చేసేటప్పుడు ఫ్యామిలీ సభ్యులను ఈకేవైసీ ద్వారా వేలిముద్రలు అప్‌డేట్ చేయించారు. కానీ రేషన్ కార్డులోని కొందరుసభ్యులు చనిపోవడం వల్ల, మరికొందరు ఆధార్ అప్‌డేట్ చేయకపోవడం వల్ల వేలిముద్రలు పడడం లేదు. కావున అలాంటి వారు ఖచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలి.



ప్రశ్న: రేషన్‌కార్డులోని సభ్యులు ఎంత మంది ఈకేవైసీ చేయించారు. ఎంత మంది ఈకేవైసీ చేయలేదు అని తెలుసుకోవడం ఎలా?

డీఎస్‌వో: సమీప రేషన్ డీలర్ లేదా వీఆర్వో, సచివాలయ సిబ్బంది దగ్గరకు వెళ్లి మీ రేషన్‌కార్డు నెంబరు చెబితే ఎంత మంది ఈకేవైసీ పూర్తి చేశారు. ఎంత మంది ఈకేవైసీ పూర్తి చేయలేదో తెలుస్తుంది. కావున ఈకేవైసీ చేయని వారు మాత్రమే ఖచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలి. ఎవరి రేషన్‌కార్డు తొలగించరు. రేషన్‌కార్డు సభ్యులందరికీ రేషన్ అందుతుంది.

ప్రశ్న: దీపం-2 పథకం అమలులో రాష్ట్రంలోని జిల్లా ఏ స్థానంలో ఉంది.

డీఎస్‌వో: దీపం-2లో భాగంగా తొలి ఉచిత సిలిండర్ కింద గ్యాస్ వినియోగదారులకు ప్రభుత్వం నుంచి జిల్లాకు రూ.31.37 కోట్లు సబ్సిడీ అందింది. రాష్ట్రంలో కర్నూలు జిల్లా నాలుగో స్థానంలో ఉంది.

ప్రశ్న: తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోని వారికి ఎప్పుడు లోపు చేసుకోవాలి.

డీఎస్‌వో: మార్చి 31లోపు గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకోవాలి.

ప్రశ్న: గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎన్ని రోజుల్లో డెలివరీ చేస్తారు?

డీఎస్‌వో: పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసుకున్న వారికి 24 గంటల్లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లోపు గ్యాస్ డెలివరీ చేస్తారు. తర్వాత గ్యాస్ సిలిండర్ డెలివరి అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయడం జరుగుతుంది.

ప్రశ్న: మిగతా రెండు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఎప్పుడు బుక్ చేసుకోవాలి?

డీఎస్‌వో: ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల మధ్య గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవాలి.

ప్రశ్న: ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు?

డీఎస్‌వో: ఎల్‌పీజీ కనెక్షన్ కలిగి ఉండాలి. రైస్ కార్డు, ఆధార్ కార్డుతో రైస్‌కార్డు అనుసంధానమై ఉండాలి.

ప్రశ్న: రేషన్‌కార్డులోని సభ్యులు ఈకేవైసీ ఎప్పుటిలోగా చేయాలి?

డీఎస్‌వో: మార్చి 31లోపు ఈకేవైసీ చేయాలి. రేషన్‌కార్డులోని ఐదు సంవత్సరాల పైన ఉన్నవారు, వేలిముద్రలు అప్‌డేట్ కానీ వారు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి.

ప్రశ్న: జిల్లాలో ఈకేవైసీ చేయించుకోని వారు ఎంత మంది ఉన్నారు?

డీఎస్‌వో: జిల్లాలో మొత్తం 21,92,047 మంది సభ్యులలో ఇంకా 2,78,177 మంది ఈకేవైసీ చేయించుకోవాలి.

వ్యక్తి ఆత్మహత్య

బనగానపల్లె, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందివర్గం గ్రామానికి చెందిన కోట దస్తగిరి (55) కడుపునొప్పి భరించలేక రసాయన పౌడర్‌ను నీటిలో కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య గురువారం తెలిపిన వివరాలివీ.. దస్తగిరి కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. దీంతో బాధను తాళలేక నందివర్గంలోని తన ఇంటి వద్ద రసాయన పౌడర్‌ను నీటిలో కలిపి తాగారు. వాంతులు చేసుకుంటుండగా ఆయన కోడలు రాజ్యలక్ష్మి చుట్టూ పక్కల వారి సాయంతో నంద్యాల సమీపంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. దస్తగిరి కోడల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

న్యాయ పోరాటం చేస్తా

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలప్రియ, టీడీపీ నాయకులు

కర్నూలు క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తనపై నిరాధార వార్తలు ప్రచురించిన వైఎస్ జగన్ అనుకూల మీడియాపై న్యాయపోరాటం చేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. తనపై ప్రతికూల వార్తలు రాశారని ఆరోపిస్తూ కర్నూలు నగర శివారులోని సాక్షి కార్యాలయం ఎదుట ఆమె తన అనుచరులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఓ లగేజీ వాహనంలో కోళ్ల వ్యర్థాలను సాక్షి కార్యాలయం ఎదుట తన అనుచరులతో వేయించి ఆమె నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు భార్గవ్ రామ్ పాల్గొన్నారు. అయితే డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో సీఐ చంద్రబాబు నాయుడు, రామయ్యనాయుడు, మధుసూదన్ గౌడు, శేషయ్య, విజయలక్ష్మి, గౌతమి, ఎస్ఐలు అక్కడకు చేరుకుని ఎమ్మెల్యేతో పాటు నిరసనలో పాల్గొన్న టీడీపీ నాయకులను అడ్డుకున్నారు.

ధార్మిక వస్త్రాలపై మక్కువ

- రంజాన్ మాసంలో మారిన వస్త్రాలంకరణ
- సంప్రదాయ దుస్తుల కొనుగోలుపై ప్రత్యేక ఆసక్తి

రంజాన్ ప్రత్యేకం



వస్త్రధారణ ప్రత్యేకం : మహ్మద్ ప్రవక్త నిండైన తెల్లటి కుర్తా, పైజామా, తలపై టోపీ ధరించేవారని పెద్దలు చెబుతారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటికీ ముస్లింలు ఈద్ రోజున సంప్రదాయ దుస్తులను ధరిస్తుంటారు. తెల్లటి కుర్తా, పైజామానే ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ ఏడాది కూడా ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ రానున్న రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫిత్ర్) సందర్భంగా ధరించేందుకు ప్రత్యేక సంప్రదాయ దుస్తులైన కుర్తా, పైజామాల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. దీంతో సంప్రదాయ వస్త్రాల కొనుగోళ్ల సందడి జిల్లాలో బాగా పెరిగింది.

కర్నూలు కల్చరల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసంలో ముస్లింలు ధరించే వస్త్రాలకు ఎనలేని ప్రాధాన్యత ఉంటుంది. ఈ మాసంలో వారు రోజువారీ కార్యకలాపాలకు స్వస్తిచెప్పి ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్నారు. ఉపవాసం పాటిస్తూ, నిత్యం ఐదు పూటల నమాజులతోపాటు, రాత్రి ప్రత్యేక తరావీహ్ నమాజులతో ఖురాన్ పఠనం చేస్తున్నారు. ఆహార వ్యవహారాల్లోనే కాకుండా ఆహార్య (వస్త్రాలంకరణ) లోనూ ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంటారు. ప్రత్యేకించి ముస్లిం యువకులు ఆధునిక దుస్తులకు స్వస్తి చెప్పి, సంప్రదాయ దుస్తులైన కుర్తా, పైజామాలను ధరిస్తున్నారు. యువత నెత్తిన టోపీ, తెల్లటి కుర్తా, పైజామా కొనుగోలుకు ఆసక్తి చూపిస్తారు. ఈద్-ఉల్-ఫిత్ర్ (రంజాన్) వేడుక రోజున ధరించేందుకు ఇప్పటి నుంచే యువత తాము కోరుకున్న సంప్రదాయ దుస్తులను కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని పలు రెడీమేడ్ దుకాణాలు కూడా ఈ సంప్రదాయ వస్త్రాలను అమ్మకాలు చేస్తున్నాయి. తెలుపు రంగులో కానవచ్చే కుర్తాలు, పైజామాలు వివిధ డిజైన్లలోనూ రూపొందిస్తున్నారు. అలాగే ఈ మాసంలో ప్రత్యేకంగా లభించే అబాయా, షాయా, సదరియా వంటి వస్త్రాలను ధరిస్తూ అదనపు ఆకర్షణపై దృష్టి సారిస్తున్నారు.







విభిన్న డిజైన్లు : యువత అభిరుచులకు అనుగుణంగా వందకు పైగా విభిన్న డిజైన్లతో కూడిన కుర్తాలు, పైజామాలు మార్కెట్లో లభిస్తున్నాయి. అలాగే అన్ని వయసుల వారికి కూడా నచ్చే దుస్తులనే పండుగ సందర్భంగా వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. ఇక ధరల విషయంలో వస్త్రాల నాణ్యత, మన్నిక అనుసారంగానే అవి ధరలు పలుకుతున్నాయి. సాధారణ కాటన్‌తో రూపొందించిన సంప్రదాయ వస్త్రాలు రూ.450 నుంచి మొదలవుతాయి. ఆయా డిజైన్లు, మోడళ్ల అనుగుణంగా రూ.5 వేల వరకు అమ్మకాలు చేస్తున్నారు. వీటిలో సంప్ర దాయ దుస్తులకు అదనపు ఆకర్షణ ఇచ్చే అబాయా, షాయా, సదరియా వంటివి రూ.800 నుంచి రూ.6 వేల వరకు లభిస్తున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



ఈశ్వరయ్య (ఫైల్)

క్రిష్ణగిరి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మన్నెకుంట గ్రామ పొలిమేరలో కోడుమూరు మండలం గోరంట్ల గ్రామానికి చెందిన రైతు చెరుకుల పాటి ఈశ్వరయ్య (40) గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల మేరకు.. ఉదయం పొలానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి నుంచి భయలుదేరాడు. ఎంత సేపటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా మొక్కజొన్న చేనులో కానుగ చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. పంటల సాగుకు రూ. 10లక్షల మేరకు అప్పులు చేశాడు. ఈ ఏడాది అప్పు చేసి 7 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా ఎండు తెగులు వచ్చి పంట దెబ్బతింది. దీంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఉరి వేసుకున్నాడు. మృతుడి తల్లి చెరుకుల పాటి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వైసీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

బనగానపల్లె, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైప గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మోదుళ్ల ప్రతాప్‌రెడ్డి, మోదుళ్ల సుబ్బరామిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. కైప గ్రామంలో కొత్తగా సీసీ రోడ్డు వేస్తున్నారు. అయితే ప్రతాప్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రాక్టర్‌పై వచ్చి సిమెంట్ రోడ్డును ట్రాక్టర్‌తో తొక్కించారు. ఎందుకు తొక్కిస్తున్నారని అక్కడే పనిచేస్తున్న ఓబులేసు వీరిని ప్రశ్నించగా కులం పేరుతో దూషించారు. ఓబులేసు ఫిర్యాదు మేరకు ప్రతాపరెడ్డి, సుబ్బరామిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమతులు తప్పనిసరి

కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



అనుమతులు లేని లాడ్జీలను పరిశీలిస్తున్న కుడా చైర్మన్ సోమిశెట్టి

మంత్రాలయం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): లాడ్జిల నిర్వహణకు అనుమతులు ఉండాల్సిందేనని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంత్రాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న లాడ్జీలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గురువారం కుడా ప్లానింగ్ అధికారి విజయభాస్కర్, డీఈ గోపాలకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజుతో కలిసి మంత్రాలయంలో రామచంద్రనగర్, పాత లాడ్జీల ఏరియా, నాగులదిన్నె రోడ్డులో అనుమతులు లేని లాడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ ఇప్పటికే 47 మందికి నోటీసులు ఇచ్చామన్నారు. దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంత్రాలయంలోనే అనుమతులు లేని లాడ్జిలు అధికంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, టీడీపీ నాయకులు వరదరాజు, మేకల వెంకటేశ్, శివ, వార్డు ప్లానింగ్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని నియమించారు. ప్రస్తుతం నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ధార సుధీర్ ఉండడంతో బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి రాష్ట్ర పదవిని కట్టబెట్టినట్లు సమాచారం.



నంద్యాలలో హిజ్రాల ఘర్షణ

- పోలీసు స్టేషన్ల ఎదుటే రాళ్లు రువ్వుకున్న వైనం
- చెదరగొట్టిన పోలీసులు



రాళ్లు రువ్వుకుంటున్న హిజ్రాలు

నంద్యాల క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఇరువర్గాలకు చెందిన హిజ్రాలు ఘర్షణకు పాల్పడ్డారు. పాణ్యానికి చెందిన ఓ వర్గం వారి పరిధిదాటి నంద్యాల ప్రాంతానికి భిక్షాటనకు రావడంతో స్థానికంగా ఉన్న హిజ్రాలు అడ్డుచెప్పడంతో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. భిక్షాటన విషయంలో పాణ్యం, నంద్యాలకు చెందిన ఇరువర్గాల మధ్య కొంతకాలం నుంచి వివాదం రగులుతోంది. ఇరువర్గాలు టూ టౌన్ పోలీస్ స్టేషన్, నంద్యాల తాలుకా పోలీస్ స్టేషన్ల ఎదుట ప్రధాన రహదారిపై కారంపొడి చల్లుకొని బాహాబాహీకి దిగారు. ఇరువర్గాలు రాళ్లు విసురుకొని భయానక వాతావరణాన్ని సృష్టించారు. సమాచారం అందుకున్న టూ టౌన్, తాలుకా పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోకి 20మందిని, తాలుకా పోలీస్ స్టేషన్‌లోకి 15మందిని పంపి అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ ఇస్మాయిల్, తాలుకా ఎస్ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. ఈ ఘటనపై ఇరువర్గాలపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది.

వైసీపీ పాలనలో ఉద్యోగుల అవస్థలు

- ప్రస్తుత ప్రభుత్వం బకాయిలు చెల్లించడం అభినందనీయం
- ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంగళ్‌రెడ్డి



మాట్లాడుతున్న వెంగళ్‌రెడ్డి

నందికొట్కూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం బకాయిలను చెల్లించడం అభినందనీయమని ఏపీఎన్‌జీవోస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంగళ్‌రెడ్డి అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ఎన్‌జీవోస్ హోంలో విలేకరులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. సరెండర్ లీవ్‌లు, ఏపీజీఎల్ఐ ఉద్యోగులు, టీచర్లు, పెన్షన్లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు, అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని నియంత్రించాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయని అన్నారు. ఏపీఎన్‌జీవోస్ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సహాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు పట్టణ అధ్యక్షుడు కాశన్న, నందికొట్కూరు తాలుకా అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, ఉమెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్‌లత, జాయింట్ సెక్రటరీలు చంచన్న, మాదన్న తదితరులు పాల్గొన్నారు.



PLOT FOR SALE

ప్లాట్లు..ప్లాట్లు: కర్నూలు ఎయిర్ పోర్టు దగ్గర ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ & MRO ఆఫీస్‌ల ప్రక్కన హైవేకు, గవర్నమెంట్ రూల్స్ ప్రకారం మా వెంచర్లో 3 & 6 సెంట్ల ప్లాట్లు కలవు. ఫోన్: 9948782417

AJL-229214

ఆర్మీలో ఉద్యోగాలు

ఆన్‌లైన్ ప్రారంభమైనది. అర్హత :10th పాస్/ఇంటర్, వయస్సు: 17 1/2 నుండి 21. వ్రాత పరీక్ష తెలుగు/ ఇంగ్లీష్, 100% గ్యారెంటీ శిక్షణ. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల. సెల్ : 87908 44959. (Since 1999) హాస్టల్ వసతి కలదు.

AJL-236360

COMPUTER EDUCATION

NICE COMPUTER SUMMER COURSES: M.S.Office, DTP, TALLY, C++, Phython, Photoshop, DCA, PGDCA etc. Cont: 1st Lane, V.R.Colony, KNL. 9396861308

AJL-229537

SRES (Transport)

(డైలీ పార్శిల్ సర్వీస్) హెడ్ ఆఫీస్ : కర్నూలు కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, దేవనకొండ, గూడూరు, వెల్దుర్తి, నంద్యాల, నూనెపల్లె, పాణ్యం, శిరివెళ్ల, ఎర్రగుంట్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దువ్వూరు, కోయిలకుంట్ల, బనగానపల్లె, అవుకు, బేతంచెర్ల, డోన్, ప్యాపిలి, నందికొట్కూరు, ఆత్మకూరు, వెలుగోడు. పైన తెలిపిన మండలాల వారిగా ఏజెంట్స్ కావలెను. ఆసక్తి గలవారు 85006 46454, 99890 04775 నెంబర్లను సంప్రదించగలరు.

AJL-22583

CHANGE OF NAME

I,MADIGA JAMMANNA,My Daughter name MADIGA MONITHA (OLD BAME), R/O. H.NO :3-67,Uppapadu,Orvakal,Kurnool Dist,A.P,have changed my daughter name as MADIGA JESSY (NEW NAME),D/O.MADIGA JAMMANNA

AJL-229597

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించండి 7382114647

AJA-226998

ఆంధ్రజ్యోతి

99854 02121

ఆంధ్రజ్యోతి పత్రిక కోసం సంప్రదించండి.

99854 11364

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

బీఈడీ కళాశాలలను సీజ్ చేయాలి: ఏఐవైఎఫ్



రిజిస్ట్రార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కర్నూలు అర్బన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలలను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న 45 బీఈడీ కళాశాలల్లో అడ్మిషన్లు ఫుల్‌గా ఉన్నప్పటికి సిబ్బంది లేక పోవడంతో విద్యార్థులు తరగతులకు కూడా హాజరు కావడంలేదన్నారు. ఎన్‌సీటి నిబంధనల ప్రకారం అధ్యాపకులను నియమించుకుని ఆన్‌లైన్‌లో జీతాలు చెల్లించాలని, పైగా తరగతులు నిర్వహించకుండా ప్రాక్టికల్స్ జరపకుండా సర్టిఫికెట్లు మాత్రం ఇస్తున్నారని ఆరోపించారు. వీటిపై వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అఖిల్, శివ పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

కర్నూలు న్యూసిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కేకే భవన్ నుంచి సుందరయ్య కూడలి వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఆనంద్‌బాబు మాట్లాడుతూ ప్రవీణ్ తన సోషల్ మీడియా వేదికగా తనకు ప్రాణమని ఉందని ప్రచారం చేసుకున్నారని అన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడే మతోన్మాదులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాటికాపర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌జీ.కృష్ణ, ఎస్ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

సి.బెళగల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పంట కుంటల పనులను వేగవంతం చేయాలని ఏపీవో రామన్న ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఈసీ రంగస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబుకార్డు ఉన్న ఉపాధి కూలీలంతా బ్యాంక్ ఖాతాకు ఆధార్ నంబరు లింక్ చేసుకోవాలన్నారు. పంట కుంటలను తవ్వడం వలన కురిసిన వర్షం వృథా కాకుండా నిల్వ చేసుకోవడం వలన భూగర్భజలాలను పెంచుకోవచ్చని అన్నారు. ఈసమావేశంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాదిని ప్రశాంతంగా జరుపుకోవాలి

సి.బెళగల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోడుమూరు సీఐ తబ్రేజ్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలలో భాగంగా దేవుళ్ల పల్లకిలో ఊరే గింపు సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

కరపత్రాలు విడుదల

కర్నూలు న్యూసిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న కర్నూలులో జరిగే జాతీయ రైతు సదస్సు కరపత్రాలను గురువారం సీఆర్ భవన్‌లో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య విడుదల చేశారు. సంఘం కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య, ఉపాధ్యక్షుడు రాజాసాహెబ్, కార్యదర్శి శ్రీనివాసరావు, కారన్న, కాశి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

నేడు ఉగాది కవి సమ్మేళనం

కర్నూలు కల్చరల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నగరంలోని తెలుగు కళ్యం సాహితీ సమితి ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది కవి సమ్మేళనం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త, అసరం గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.హరికిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో, నందికొట్కూరు రోడ్డులోని వరసిద్ధి వినాయక దేవస్థానం కల్యాణ మంటపంలో ఈ కవి సమ్మేళనం ఉంటుందని, సుమారు 25 మందికి పైగా కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని ఆహ్వానిస్తూ తమతమ కవితలు వినిపిస్తారని వారు తెలిపారు.

పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలం

కర్నూలు న్యూసిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నగరంలోని వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలకు కార్పొరేషన్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని న్యూ కౌన్సిల్ హాలులో 6 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉంది. అయి తే అనివార్య కారణాలతో రెండింటికి వాయిదా పడింది. వినాయక ఘాట్ పార్కింగ్ ప్రదేశం, నగర పాలక సంస్థ కార్యాలయంలో పార్కింగ్ ప్రదేశానికి వాయిదా వేశారు. కింగ్ మార్కెట్ కూరగాయల పార్కింగ్ ప్రదేశానికి రూ.6.35 లక్షలు నిర్ణయించగా ఖాజిం హుస్సేన్ రూ.6.80 లక్షలు, చేపల మార్కెట్ పార్కింగ్ ప్రదేశం రూ.1.35లక్షలు నిర్ణయించగా టీజీ రమేష్ బాబు రూ.1.45 లక్షలతో దక్కించుకున్నారు. కిడ్స్ వరల్డ్ పార్కింగ్ ప్రదేశానికి రూ.3.95 లక్షలు నిర్ణయించగా వై.రామ్‌చరణ్ రూ.4.15 లక్షలకు, శ్రీనివాస క్లాత్ మార్కెట్ పార్కింగ్ ప్రదేశం రూ.3.24 నిర్ణయించగా వై.రామ్‌చరణ్ రూ.3.63 లక్షలతో దక్కించుకున్నారు. వేలం ద్వారా కార్పొరేషన్‌కు రూ.16.03 లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్ జీవీ కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తిప్పన్న, ఖలీల్, సొహైల్, డీపీఓ వినోద్, వందన పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయ కులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురు వారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆర్ఐవోకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ కుమార్ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కర్నూలు ఇంటర్మీడియట్ బోర్డు అధికారి (ఆర్ఐవో) ఎస్‌వీఎస్ గురువయ్య శెట్టిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. ఫ్లెక్సీలు, కరపత్రాలు, మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఆర్ఐవో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ అన్నారు. ఈ ధర్నాలో ఆందోళనకారులు, పోలీసుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర, అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

బార్ అసోసియేషన్ ఎన్నికలు



ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సభ్యులు

కర్నూలు లీగల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరి గాయి. అధ్యక్షుడుగా పి.హరినాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు విజయం సాధించారు. కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా పి.హరినాథ్‌చౌదరి 92 ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి బి.మురళీమోహన్‌పై గెలుపొందారు. ప్రధాన కార్య దర్శిగా ఎం.వెంకటేశ్వర్లు తన ప్రత్యర్థి ఎం.ఆంజనేయులుపై 76 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీగా ఎం.బాలసుబ్రహ్మణ్యం తన ప్రత్యర్థి బీకే నాగరాజుపై 411 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. లైబ్రరీ కార్యదర్శిగా పి.చంద్రశేఖర్ తన ప్రత్యర్థి సఫత్‌పై గెలుపొందారు. కాగా, ఉపాధ్యక్షు డుగా ఎం.త్రివిక్రమ్, కోశాధికారిగా గౌతమ్ మన్నె, క్రీడా కార్యదర్శిగా బెస్త సుధాకర్, మహిళా ప్రతినిధిగా హెచ్‌కే అరుణలు ఇదివరకే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం ఎన్నికల అధికా రులు జి.విజయకుమార్, కే.రంగనాథ్, సి.ప్రభాకర్ రెడ్డిలు గెలుపొందిన వారికి డిక్లరేషన్ పత్రాలు అందజేశారు. గెలుపొందిన అభ్యర్థులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఉపాధి నిధులతో మూగజీవాలకు నీటి తొట్లు

కర్నూలు అగ్రికల్చర్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు రూ.కోటి వ్యయంతో 600 మూగజీవాలకు నీటి తొట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే నీటి తొట్లను అత్యవసరం ఉన్న చోట నిర్మించేందుకు కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశాలు జారీ చేసినట్లు కర్నూలు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వెంకటరమణయ్య తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 6లక్షల పశువులు, ఆవులు, 45 లక్షల గొర్రెలు,మేకలు, 20 లక్షల కోళ్లు తదితర జంతువులు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో పశువులకు తాగునీటిని సమకూర్చడం, రైతులకు పశు పెంపకందారులకు కష్టంగా మారింది. వాటిని అడవులకు పచ్చిక మేపేందుకు తీసుకెళ్లే సమయంలో ఆ ప్రాంతాల్లో నీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మూగజీవాల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

రంజాన్ నెల పవిత్రమైనది: మంత్రి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైందని మంత్రి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని గడియారం ఆస్పత్రి సమీపంలోని జామీయా మసీదులో రోజా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింప జేశారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనలు, ఇఫ్తార్‌లో ఆయన పాల్గొన్నారు. ముస్లింలంతా రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

ఆవిష్కరణలతో ప్రజలకు మేలు జరగాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు చేపట్టే వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టి ప్రజలకు మేలు జరగాలని రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్, జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బిజినెస్ ఐడియా థాన్-2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడియా థాన్-2025 కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నూతన స్టార్టు అప్‌ను ప్రోత్సహించడమేనని అన్నారు. బెంగళూరు కేంబ్రిడ్జి విద్యాసంస్థ ప్రొఫెసర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రిన్సిపాళ్లు కేతః శ్రీనివాసమూర్తి, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ వైద్యులకు పదోన్నతులు

కర్నూలు హాస్పిటల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) విభాగంలో పని చేసే ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు గురువారం ఉదయం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) జూమ్ ద్వారా పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈఎన్‌టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి.శివప్రసాద్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతి కల్పించి అనంతరం గవర్నమెంటు హాస్పిటల్ బదిలీ చేశారు. డాక్టర్ కె.శ్రీదేవి అసోసియేట్ ప్రొఫెసర్‌గా కడప రిమ్స్‌కు బదిలీ చేశారు.

నాణ్యమైన విద్యను అందించండి

ఓర్వకల్లు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో ఓంకార్ యాదవ్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని నన్నూరు, ఓర్వకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

తైక్వాండో క్రీడాకారుడికి అభినందన



క్రీడాకారుడిని అభినందిస్తున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన తైక్వాండో మార్షల్ బి.విశ్వాసరావు కర్నూలు సాయ్ హాస్టల్‌కు ఎంపికయ్యారు. ఈయన జాతీయ స్థాయి తైక్వాండో క్రీడాకారుడు తైక్వాండో కొరియా బ్లాక్ బెల్ట్-1 డాన్ సాధించాడు. గురువారం మౌర్యఇన్‌లోని టీజీ చాంబరులో మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ తైక్వాండో క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు. కోచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో విశ్వాసరావు శిక్షణ పొంది సాయ్ హాస్టల్‌కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అనంతరం క్రీడాకారుడిని టీజీ వెంకటేష్ శాలువ కప్పి అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాది ఆనందరావు, హీరాలాల్, అజయ్‌తేజా, మల్లేష్, చరణ్ పాల్గొన్నారు. అలాగే టీజీవీ, టీజీబీ తైక్వాండో అకాడమిక్ చెందిన క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్‌కు ఎంపిక కావడం అభినందనీయమని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

గూడూరు మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీ నారాయణ, ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్ కోరారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర మండలంలోని గ్రామాల్లో నిర్వహించామన్నారు. స్థానిక సమస్యలను ప్రజలు సీపీఎం బృందం దృష్టికి తీసుకొచ్చారన్నారు. చనుగొండ్ల గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉన్న కుంటలో మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుందని, కుంటను శుభ్రం చేయాలని కోరారు. కె.నాగలాపురం, పెంచికలపాడు గ్రామాల్లో తాగునీటి సమ స్యను తీర్చాలన్నారు. పెండింగ్ ఉపాధి బిల్లులను వెంటనే విడుదల చేయాలని, స్మార్ట్ మీటర్ల విధాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, మధు, సుంకన్న, సుధాకర్, నాగప్ప, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

కర్నూలు అర్బన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పేదలకు వరం సీఎం సహాయనిధి అని మంత్రి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని ఆయన కార్యాలయంలో 17 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

గుట్టపాడు ఉప సర్పంచ్‌గా గొల్లపోగు లక్ష్మమ్మ



ఓర్వకల్లు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుట్టపాడు ఉప సర్పంచ్‌గా గొల్లపోగు లక్ష్మమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిట ర్నింగ్ అధికారి, ఈవో ఆర్‌డీ సుబ్బరాయుడు తెలిపారు. గురువారం గుట్ట పాడు గ్రామంలో నిర్వహించిన ఉప ఎన్నికల్లో 8 మంది వార్డు సభ్యులు ఉండగా.. ఆరుగురు వార్డుసభ్యు లు, సర్పంచుతో సహా ఏడుగురు హాజరు కాగా, అయితే.. గొల్లపోగు లక్ష్మమ్మ ఒక్కరే ఉప సర్పంచ్‌గా నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈమె టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గతంలో ఉప సర్పంచుగా ఉన్న మహబూబ్ బాషా రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరిగింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికైన లక్ష్మమ్మను పూలమాలలు వేసి శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్లమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

కర్నూలు కలెక్టరేట్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప సెట్విూరు జిల్లా యువజన సంక్షేమ అధికారి వేణుగోపాల్‌ను కోరారు. జిల్లాలో ఎంతో మంది గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి లేక అల్లాడుతున్నార న్నారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు అంజి నాయక్, రమేష్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు రాంచరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని కొండారెడ్డి బురుజు, డాన్‌బాస్కో, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో జనసేన పార్టీ కర్నూలు నియోజకవర్గ బాధ్యులు షేక్ అర్షద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదానం, ఆహారం, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాంచరణ్ అభిమానులు మౌలా కొణిదేల, హరి, మౌలాలి, పుష్ప, విజయలక్ష్మి, వసంత పాల్గొన్నారు.

బీసీలు సామాజిక సేవలో ముందుండాలి

కర్నూలు అర్బన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): బీసీలు సామాజిక సేవలో ముందుండాలని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు. గురువారం నగరంలోని బిర్లా కాంపౌండ్‌లోని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి కార్యాలయంలో పాండిచ్చేరిలోని యూనివర్సిటీ బీసీ నాయకురాలు చంద్రకళకు డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, సీహెచ్ మద్దయ్య, ఆయ్యన్న యాదవ్, బోయ శ్రీనివా సులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

రీసర్వేను వేగవంతం చేయాలి



రీసర్వేను పరిశీలిస్తున్న అధికారులు

సి.బెళగల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రీసర్వేను వేగవంతం చేయాలని ఏడీ విజయభాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో నిర్వహిస్తున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల సర్వేయర్ నాగభూషణం ఉన్నారు.

పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన పండుగ



రంజాన్ తోఫా అందుకున్న మహిళలతో దాతలు

కర్నూలు స్పోర్ట్స్/ అర్బన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన పండుగ అని రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. గురువారం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నిరుపేద కుటుంబాలకు ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ పదిహేనేళ్లుగా తాము తమ సొంత ఖర్చులతో పేద కుటుంబాలకు పండుగ కిట్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహీద్ మాట్లాడుతూ ఒక రిటైర్డ్ పోలీసు అధికారి తను సొంత ఫౌండేషన్ పేరుతో ఒక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వహిదాబేగం, సభ్యులు ఆనందరావు, రామమెహన్‌రెడ్డి, బొర్రెల్లి వెంకట్రాముడు, నాగేశ్వరబాబు, సూర్యకుమార్, జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ఆర్డీవో కార్యాలయం ఫర్నీచర్ వేలానికి కోర్టు ఆదేశం

కర్నూలు లీగల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లిం చనందుకు కర్నూలు ఆర్డీవో కార్యాలయంలోని ఫర్నీచర్‌ను వేలం వేయాలని కర్నూలు 6వ అదనపు జిల్లా కోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. కర్నూలు మండలం పంచలింగాల, ఈ-తాండ్రపాడు గ్రామాల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మించేందుకు అర్హులైన 46 మంది రైతుల నుంచి 119 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. అప్పట్లో నిర్ణయించిన ధర ఎకరాకు రూ.6,17,326లను రైతులకు చెల్లించింది అయితే బాధితులైన రైతులు కోర్టును ఆశ్రయించి త మ భూములకు తగిన విలువ మేరకు నష్టపరిహారం చెల్లించలేదని తెలిపారు. దీంతో కోర్టు కేసును విచా రించి ఒక ఎకరాకు రూ.38,72,000 రైతులకు చెల్లించా లని గతంలో కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పును అమలు చేయాలని కోరుతూ రైతులు కోర్టు లో పిటిషన్ దాఖలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించి స్టేను ఇవ్వాలని కోరారు. దీంతో 2023 ఫిబ్రవరి 9న హైకోర్టు స్టేను మంజూరు చేసి కోర్టు నిర్ణయించిన నష్టపరిహారం మొత్తంలో సగం మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 8 వారాల గడువు ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ గడువులోగా సగం మొత్తం కూడా కోర్టులో డిపాజిట్ చేయలేదు. దీంతో రైతులు ఆర్డీవో కార్యాలయంలోని ఫర్నీచర్‌ను వేలం వేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఏప్రిల్ 28వ తేదీన ఆర్డీవో కార్యాలయం ఫర్నీచర్‌ను వేలం వేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

కుష్ఠు వ్యాధికి సంపూర్ణ వైద్యం అందించాలి



మాట్లాడుతున్న ప్రదీప్ కుమార్ నాయక్

కర్నూలు హాస్పిటల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధికి సంపూర్ణ వైద్యం అందించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ నాయక్ అన్నారు. గురువారం కర్నూలుకు వచ్చిన ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందిం చాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎల్ఈపీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సాగర్, డీఎంహెచ్‌వో పి.శాంతికళ, జిల్లా కుష్ఠు, ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎల్.భాస్కర్, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస్ మాధవి, సైక్రియాట్రి హెచ్‌వోడీ డాక్టర్ నాగేశ్వరరావు, డెర్మటాలజి ప్రొఫెసర్ పద్మజ, జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి జి.మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

కర్నూలు అగ్రికల్చర్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం శనగలకు క్వింటానికి రూ.5,650 మద్దతు ధరను ప్రకటించిందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మార్క్‌ఫెడ్ మేనేజర్ రాజు అన్నారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వం ఆదేశాల మేరకు 24 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.





ట్యాంకు శిథిలావస్థ.. అధికారుల నిద్రావస్థ


ట్యాంకు గట్లపై పిచ్చిమొక్కలు


పగిలిన రాతి బండలు

- గట్టుపై పిచ్చి మొక్కలు, పగిలిపోతున్న రక్షణ బండలు
- గతంలోనే ట్యాంకుకు ఓ సారి గండి
- హొళగుంద ఎస్ఎస్ ట్యాంకు దుస్థితి

ట్యాంకును పట్టించుకునేవారు
నిర్వహణ మరిచారు
లేకపోవడంతో గట్టుపై పిచ్చి మొక్కలు పెరిగాయి. రక్షణగా ఉన్న బండలు కూడా పగిలిపోవడంతో గండి పడే ప్రమాదం ఉంది.

హొళగుంద, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలం లోని కడ్లమాగి క్యాంపు వద్ద నిర్మించిన ఎస్ఎస్ ట్యాంక్ (సమగ్ర రక్షిత మంచి నీటి పథకం) శిథిలా వస్థకు చేరుతోంది. ఈ ట్యాంక్ నుంచి వందవాగిలి, గజ్జెహళ్లి, నాగరకన్వీ, హన్నూరు, హన్నూరు కొట్టాల, ముద్దటమాగి, మార్లమాడికి గ్రామాలతో పాటు హొళగుందకు నీటి సరఫరా చేసున్నారు.

నీటిని తగ్గించిన అధికారులు

ఎస్ఎస్ ట్యాకుకు గత ఏడాది చిన్న గండి పడింది. దీంతో అధికారులు తూతూ మంత్రంగా మరమ్మతులు చేయించి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిల్వ పెంచితే ట్యాంకు దెబ్బతినే ప్రమాదముందనే ఇలా చేసినట్లు సమాచారం. అయితే నీటి నిల్వ తగ్గింపుతో తాగునీటి కష్టాలు తప్పేలా లేవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పనిచేయని ఫిల్టర్ బెడ్లు

ఎస్ఎస్ ట్యాంకులో ఫిల్టర్ బెడ్లు పని చేయకపోవడంతో తాగునీరు దుర్వాసన వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటిని తాగి తాము రోగాలబారిన పడుతున్నామని జిల్లా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

నీరు పెంచే గట్టు తెగే ప్రమాదం

గతేడాది స్లిపేజ్ అవ్వడంతో గట్టు బలహీనంగా ఉంది. అందుకే నీటి నిల్వలు 80శాతం వరకే ఉంచాం. పూర్తిగా నింపితే గట్టు తెగే ప్రమాదం ఉంది. ఏప్రిల్ 15 వరకు నీటి నిల్వలు తగ్గకుండా చూసుకుంటాం. ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మతులకు త్వరలో టెండర్లు పిలుస్తాం.

- మల్లికార్జునయ్య, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

పసుపు జెండా రెపరెపలాడాలి

హొళగుంద, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పసుపు జెండా రెప రెపలాడాలని ఆలూరు ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కన్వీనర్ తిప్పయ్య, ఆదాం, ఈడిగ ప్రసాద్, అశోక్, హెబ్బటం వన్నూరప్ప, మిక్కిలినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్ఐవోను సస్పెండ్ చేయాలి


నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఆదోని అగ్రికల్చర్ , మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రాంతీయ అధికారి గురువయ్య శెట్టిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని భీమాస్ సర్కిల్లో నిరసన తెలిపారు. విద్యా సంత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్, కార్పొరేట్ కాళాశాలల్లో అడ్మిషన్లు నిర్వహిస్తున్నా కాసులకు కక్కుర్తి పడి, ఆర్ఐవో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆర్ఆర్‌వోపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐవో దిష్టి బొమ్మను దహనం చేశారు. శేఖర్ శివా, రవి, నాని, శీను, వీరేష్, మోమన్ కుమార్, వరుణ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం కలిగించొద్దు

ఆదోని రూరల్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించొద్దని విద్యుత్ ఎస్ఈ ఉమాపతి సిబ్బందిని ఆదేశించారు. గురువారం డీఈ హరి, ఏడీ పురుషోత్తంతో కలిసి డి-1 విద్యుత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈనెల 30న ఉగాది, 31న రంజాన్ పండుగలు ఉన్నాయని, వినియోగదారులు 29 లోగా బిల్లులను చెల్లించాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని సూచించారు. ఎఈ నాగభూషణం ఉన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఈ ఉమాపతి

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

హాలహర్వి , మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని డీటీ లక్ష్మి, బ్రహ్మయ్య అన్నారు. గురువారం పచ్చరపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. పొలాలకు కొలతలు పక్కాగా వేసి హద్దులు చూపిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మండల సర్వేయర్ భార్గవి, ఆర్ఐ మహేష్ గౌడ్, వీఆర్వోలు సతీష్ గౌడ్, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

6వ వర్ధంతి



మంచికి, మానవత్వానికి మహోన్నత వ్యక్తిత్వానికి, క్రమ శిక్షణకు మారుపేరుగా ఎందరికో మార్గదర్శకులుగా నిలిచి కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించి మంచి క్రమ శిక్షణతో మమ్ములను పెంచి బంగారు బాటలో నడిపిన మీరు నేడు లేరన్న చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. నేటికి 6 వసంతాలు గడిచినను మీ మధుర స్మృతులను స్మరిస్తూ... అశ్రునయనాలతో...

కీ॥శే॥ గుడిపాటి నారాయణమ్మ గారు
జననం : 01-01-1940, మరణం : 28-03-2019.
W/o. Late గుడిపాటి నరసింహులు గారు
(ప్రముఖ న్యాయవాది, ఆదోని.)

కుమారులు - కోడళ్లు
కె.జి.లోకనాథ్ (Advocate) - కె.జి.కిరణ్మయి (Advocate)
కె.జి.గోపినాథ్ Rtd. GM (ONGE) - కె.జి.సునీత
కె.జి.శ్రీనివాసులు (SWE) USA, - కె.జి.ధన్వంత్రి (SWE) USA.

కుమార్తెలు - అల్లుళ్లు
బి.జయభారతి - బి.ఆంజనేయులు Asst. Commissioner of Police
జి.నాగవేణి
హెచ్.జయశ్రీ (SWE) USA, - హెచ్.తిరుమల (SWE) USA.
జి.లలిత, MS (USA)

మనవళ్లు, మనవరాళ్లు మరియు బంధుమిత్రులు
సెల్ : 73963 32499, 99853 77878.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
క్యాష్ అడ్మినిస్ట్రేషన్ సెల్ (61434) C/o. మెయిన్ బ్రాంచ్, ఆదోని.

భారతీయ స్టేట్ బ్యాంక్ క్యాష్ అడ్మినిస్ట్రేషన్ సెల్ ఆదోని శాఖ c/o ఆదోని మెయిన్ బ్రాంచ్ వారు నగదు సరఫరా కొరకై బ్యాంకు నియమ నిబంధనలను అనుసరించి నెలవారి అద్దె చెల్లింపు పద్ధతి పైన క్రింద ఉదహరింపబడిన ప్రత్యేక డిజైన్ చేయబడిన ఒక క్యాష్ వ్యాన్ కై సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి.
క్యాష్ వ్యాన్ ఆదోని ఆపరేషన్ ఏరియా పరిధిలోని సుమారు 16 బ్రాంచ్ ల అవసరం మరియు అభ్యర్థన ప్రకారం సెలవు రోజులతో సహా అన్ని రోజులలో బ్రాంచ్‌లకు నగదు సరఫరా చేయుటకు పనిచేయవలసి ఉంటుంది. ఆసక్తి గల వ్యక్తులు/ పార్టీలు వాహన వివరములు మరియు స్పెసిఫికేషన్‌తో కోరుకున్న నెలవారి అద్దెను తెలియజేస్తూ తేదీ : **05/04/2025 సాయంత్రం 5 గంటలలోగా** సీల్డ్ కవర్లలో పోస్ట్ ద్వారా గాని, స్వయంగా ఎస్.బి.ఐ, క్యాష్ అడ్మినిస్ట్రేషన్ సెల్ ఆదోని శాఖ మెయిన్ బ్రాంచ్ ఆదోని ఆవరణంలో గాని ధరాఖాస్తు చేయవచ్చును. తేదీ : **05/04/2025, సాయంత్రం 5 గంటలలోగా** అందిన ధరఖాస్తులు మాత్రమే పరిగణించబడతాయి.
వాహనం స్పెసిఫికేషన్లు (1) తయారి మరియు మోడల్ : (ఎ) ఇది LCV (లైట్ కమర్షియల్ వెహికల్) అయి ఉండాలి.(బి) వాహనం అద్దెకు తీసుకున్న సమయంలో రెండు సంవత్సరములకు మించకుండా మరియు ఏ సమయంలోనైనా 5 సంవత్సరముల కంటే ఎక్కువ కాకుండా పాతదై ఉండరాదు.(సి) గ్రౌండ్ క్లియరెన్స్ 190 mm కంటే తక్కువ ఉండరాదు. (డి) వాహనంలో కనీసం (1+4) మంది ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా ఉండాలి (ఫ్యాక్టరీ బిల్ట్) (ఇ) వాహనానికి డ్రైవర్/ ప్రయాణికుల కోసం నాలుగు తలుపులు ఉండాలి (ఎఫ్) అన్ని తలుపులకు లోపల నుంచి మరియు వెలుపల నుంచి ఇండిపెండెంట్ లాకింగ్ సిస్టం ఉండాలి (జి) స్టెప్నీ తోపాటు ట్యూబ్‌లెస్ టైర్లు ఉండాలి (హెచ్) చక్రాలు ఓపెన్ చేయడానికి మరియు చిన్న మరమ్మత్తులకు జాకీ మరియు హ్యాండిల్ మరియు టూల్స్ గల పూర్తి టూల్ కిట్ ఉండాలి (ఐ) ఫ్యాక్టరీ ఫిటెడ్ ఎయిర్ కండీషనర్ ఉండాలి (2) లేఅవుట్ (ఎ) బాడీ కనీసం 19 గేజ్ షీట్ మెటల్ అయి ఉండాలి, అయితే ఫ్లోర్ కనీసం 16 గేజ్ మెటల్ ప్లేట్ కలిగి ఉండాలి (బి) క్యాష్ కేజ్ ఫ్లోర్ పై కనీసం నాలుగు ఐరన్ బలెట్స్ ఉండాలి. అవి దిగువ నుంచి బాయనెట్ బోల్ట్ చేయబడి తగిన దయామీటర్ అంటే (2,2.5) కలిగి ఉండాలి క్యాష్ కేజ్‌లో మల్టిఫుల్ క్యాష్‌బాక్స్ స్టాక్స్ ఉంచడానికి వీలుగా ఉండే బలెట్స్ మధ్య స్పేస్ ఉండాలి(సి) డ్రైవర్ క్యాబిన్ 2 సీట్లు వరుసలు ఉండాలి డ్రైవర్ మొదటి వరస మరియు ఒక బ్యాక్ గార్డ్ (కో డ్రైవర్) ఉండాలి మరియు ఒక ఆర్మీగార్డ్ మరియు ఇద్దరు ఇతర సిబ్బందికి వెనుక వరుస ఉండాలి (3) క్యాష్ కంపార్ట్మెంట్ సెక్యూరిటీ (ఎ) క్యాష్ కేజ్ కంపార్ట్మెంట్ కు తలుపు రూమ్ గ్రిల్స్ ఉండాలి (బి) కేజ్ ప్రవేశము వ్యానుకు ఎదురువైపు నుండి ఉండాలి మరియు వెనుక భాగం పూర్తిగా మూసి ఉండాలి (సి) లాకింగ్ ఏర్పాటు క్యాష్ క్యాబిన్ డోర్ కు ఒక ఇంటర్నల్ లాక్ మరియు 2 ప్యాడ్ లాక్స్ ఉండాలి(డి) అన్ని కిటికీలు మరియు విండ్ స్క్రీన్ కు విండ్ మెష్ రక్షణ (ఒక స్క్వేర్ ఇంచ్ కంటే ఎక్కువ కాకుండా) ఉండాలి ప్రతి విండో మెష్ కు ఆయుధం ఉపయోగించడానికి 6 అంగుళాల సర్క్యులర్ పోర్ట్ హోల్ ఉండాలి (4) డ్రైవర్ క్యాబిన్ (ఎ) మొబైల్ చార్జింగ్ సదుపాయం ఉండాలి (బి) జిపిఎస్ తో సిసి టీవీ సిస్టం అమర్చబడి ఉండాలి మరియు 90 రోజుల రికార్డింగ్స్ సదుపాయం మరియు దిగువ విధంగా 3 కెమెరాలు ఉండాలి (i) వెనుక వైపు, (ii) ముందువైపు, (iii) క్యాష్ కంపార్ట్మెంట్, (సి) రక్షణ నిమిత్తం హోటర్ ఉండాలి(డి) తగిన ఫస్ట్ ఎయిడ్ కిట్టుతో ఒక ఫస్ట్ ఎయిడ్ కిట్ డ్రైవర్ సీట్ వద్ద అమర్చబడి ఉండాలి (ఇ) డ్రైవర్ సీట్ సమీపాన ఒక ABC టైప్ (స్టోర్డు ప్రెషర్) 2 కే జి ఫైర్ ఎక్స్టింగ్విషర్ ఏర్పాటు చేయబడి ఉండాలి. ఇతర వివరాలు వాహనం స్పెసిఫికేషన్స్, రూట్లు/ బ్రాంచ్ వివరాలకై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాష్ అడ్మినిస్ట్రేషన్ సెల్ ఆదోని శాఖ బ్రాంచ్ మేనేజర్ గారిని గాని, స్వయంగా గాని సంప్రదించగలరు. ఫోన్ : 86866 47252.
తేది: 28.03.2025 | సం/- శాఖా నిర్వహణ అధికారి
ప్రదేశం: ఆదోని. | భారతీయ స్టేట్ బ్యాంక్ క్యాష్ అడ్మినిస్ట్రేషన్ సెల్, ఆదోని.

పత్తికొండలో ఎమ్మెల్యే పర్యటన

- కాలనీల్లో సమస్యలను తెలుసుకున్న శ్యాంబాబు


సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్యాంబాబు

పత్తికొండ, మార్చి27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాలనీల్లో గురువారం ఉదయం ఎమ్మెల్యే శ్యాంబాబు సుడిగాలి పర్యటన చేశారు. క్యాంపు కార్యాలయం నుంచి కాలినడకన నవాజ్ గరీబ్ కాలనీ, బండిగేరి, శివాలయం వీధి, సంతమార్కెట్ ఏరియా, బ్రాహ్మణ వీధి, మడ్డిగేరి ప్రాంతాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకన్నారు. తమ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మించాలని నవాజ్ గరీబ్ కాలనీ మహిళలు విన్నవించగా, మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే బండిగేరిలో తమ ఇంటికి కొలాయి కనెక్షన్ తొలగించారని ఇద్దరు మహిళలు చెప్పడంతో, వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. సంత మార్కెట్‌లో నిర్మించిన రైతుబజార్ నిరుపయోగంగా ఉండడంపై అధికారులతో మాట్లాడారు. చిరు వ్యాపారులను రైతుబజార్‌కు తరలిస్తే సమస్య పరిష్కారమవుతుందని సూచించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ సభ్యుడు హోటల్ శ్రీనివాసులు ఇంటివద్ద విలేకర్లతో మాట్లాడుతూ స్వచ్ఛ పత్తికొండగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రజలు సహకరించాలని కోరారు. టీడీపీ నాయకులు సాంబ శివారెడ్డి, ప్రమోద్ కుమార్‌రెడ్డి, రామానాయుడు, బత్తిని లోక్‌నాథ్, కడవల సుధాకర్, ఈవో నరసింహులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంపై సమీక్ష

నూతన విద్యా విధానంపై డీఈవో శ్యామ్యూల్‌పాల్, ఆర్డీవో భరత్‌నాయక్, ఎంఈవోలతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. నూతన విధానాన్ని గురించి డీఈవో శ్యామ్యూల్ ఎమ్మెల్యేకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమ ఫలితాల దిశగా నడిపించాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంఈవోలు తిమ్మారెడ్డి, రమేష్, రంగస్వామి, రామవెంకటేష్, మాలతి, మద్దయ్య, రమేష్ ఉన్నారు.

ఉప సర్పంచులుగా షాకీరా, సరస్వతి



ఉప సర్పంచులకు స్వీట్లు తినిపిస్తున్న గిరి మల్లేష్ గౌడ్

ఆలూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మొలగవల్లి, వెలమకురు పంచాయతీ ఉప సర్పంచులుగా శాకీర, ఉప్పర సరస్వతి ఎన్నికయ్యారు. వీరిని గురువారం సాయంత్రం ఆలూరు టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ సన్మానించారు. టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేందుకు కృషి చేసిన సర్పంచులు మోహన్ రాజ్, భాస్కర్‌ను అభినందించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంనాథ్ యాదవ్, కన్వీనర్ అశోక్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరసప్ప, కొమ్ము రామాంజినేయులు, అట్టికల్ బాబు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

దేవనకొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలమకూరు గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. పది మంది వార్డు సభ్యులు ఉండగా, ఏడుగురు సభ్యులు, సర్పంచ్ భాస్కర్ హాజరయ్యారు. కాగా ఎవరూ పోటీలో లేకపోవడంతో సరస్వతి ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో, రిట్నంగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. సీఐ వంశీనాథ్, ఎస్సైలు శ్రీనివాసులు, డాక్టర్ నాయక్, 35 మంది పోలీసులు పాల్గొన్నారు.


డిక్లరేషన్ ఇస్తున్న అధికారి

సారా నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

తుగ్గలి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): సారా నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం రోళ్లపాడు తండాలో కళాజాతా నిర్వహించారు. సారా తయారీ, విక్రయాలతో కుటుంబాలు నాశనమవుతున్నాయన్నారు. తయారీ, విక్రయదారులపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు

ఈకేవైసీ చేయించుకోవాలి

మద్దికెర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి):
తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారంతా చౌకదుకాణం డీలరు దగ్గరకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ హుశేన్ సాహెబ్ సూచించారు. గురువారం కార్యాలయంలో వీఆర్వోలు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. వీఆర్వోలు, డీలర్లు కలిసి ఈ నెల 31 నాటికి ఈకేవైసీ పూర్తి చేయించాలన్నారు. డీటీ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ రవి, ఆర్ఐ రామదాసు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డుపై జగన్ వైఖరి స్పష్టం చేయాలి

ఆదోని టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి):
వక్ఫ్ బోర్డు బిల్లుపై జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని మైనార్టీ పరిరక్షణ సమితి కార్యదర్శి నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బిల్లుపై ఐక్యమత్యంతో ఉన్న ముస్లింల మధ్య జగన్ చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు ముస్లింలకు వ్యతిరేకంగా పని చేసిన దాఖలాలు లేవన్నారు.

ఆర్థిక సాయం

వెల్దుర్తి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం చేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల 1989-90 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి నాయకంటి నాగేంద్ర అనారోగ్యంతో మృతిచెందడంతో సహ విద్యార్థులు గురువారం రూ.50 వేలు అందజేశారు.

నేడు వేలం

పత్తికొండ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ దిసనరి మార్కెట్, బస్టాండు, మాంసం మార్కెట్ వేలాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఈవో నరసింహులు తెలిపారు. పాటదారులు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు.



మరమ్మతులు చేయాలి

చిప్పగిరి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురం చెరువుకు మరమ్మత్తులు చేయాలని నాగిరెడ్డి, లక్ష్మన్న, రంగస్వామి, తిమ్మాపురం శేఖర్ గురు వారం కోరారు. టీడీపీ ఇన్‌జార్జ్ వీరభద్ర గౌడ్, జిల్లా అధికారులకు లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందించామని వివరించారు. ఐదేళ్లుగా జగన్ సర్కారు పట్టించుకోవడంతో పూడిక కంపచెట్లతో చెరువు భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

మద్దికెర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి గ్రామం రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని మాజీ జడ్పీటీసీ సభ్యుడు పురుషోత్తం చౌదరి అన్నారు. గురువారం రూ.లక్ష విరాళం అందజేశారు. దాతల సహకారం అవసరమన్నారు. ఈవో వీరయ్య, దస్తగిరిగౌడ్, అంజినేయ, ప్రధాన అర్చకులు రంగస్వామి, టీడీపీ నాయకులు రంగస్వామి ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

పత్తికొండ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పందికోన రిజర్వాయర్ ఎడమ కాలువను పొడిగించాలని శుక్రవారం సచివాలయం వద్ద జరిగే ధర్నాను రైతులు విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు రాజాసాహెబ్, రామాంజనేయులు, రైతు సంఘం గౌరవాధ్యక్షుడు కారన్న పిలుపునిచ్చారు. నెట్టికంటయ్య, నాగిరెడ్డి, ఎంకే సుంకన్న పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఆలూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి: ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నగరూరు అరుణ దేవి తెలిపారు. గురువారం చెక్‌పోస్టు వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

పత్తికొండ ఏపీడీగా లక్ష్మన్న

పత్తికొండ, మార్చి27 (ఆంధ్రజ్యోతి): ఏపీడీగా లక్ష్మన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఏపీడీ పక్కీరప్ప బదిలీపై ఆలూరుకు వెళ్లారు. కర్నూలులో విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మన్న బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే శ్యాంబాబును కలిశారు. అక్రమాలకు తావులేకుండా ఉపాధి పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఏపీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో బడేరాత్

వెల్దుర్తి, మార్చి 27(ఆంధ్రజ్యోతి):
పట్టణంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో బడేరాత్ నిర్వహించారు. గురువారం ఇషా, తరావీహ్ నమాజ్ అనంతరం రాత్రంతా మసీదులో నమాజ్ చేశారు. బడేరాత్‌ను పురస్కరించుకొని మసీదులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు



ఓటు వేస్తున్న తుగ్గలి నాగేంద్ర దంపతులు, ఎన్నికైన సభ్యులు

పత్తికొండ టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఉదయం 10 గంటలకు ఎన్నికల అధికారి ఖైరాముడు ఎన్నికలను ప్రారంభించారు. అధ్యక్ష ప్యానెల్‌కు మధుబాబు, బాలబాషా పోటీ పడ్డారు. 97 మంది న్యాయవాదులు ఉండగా, 91 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, సతీమణి మాజీ జడ్పీటీసీ వరలక్ష్మితో పాటు న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4.30 గంటలకు లెక్కించారు. అధ్యక్షుడిగా మధుబాబు 28 ఓట్లతో మెజారిటీతో గెలుపొందగా, ఉపాధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, సహాయ కార్యదర్శి, లైబ్రేరియన్‌గా సూరజ్‌నబీ, ట్రెజరర్‌గా నరసారావు గెలుపొందారు.

హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులు ప్రారంభం

మద్దికెర, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్దికెర, పెరవలి, బుగ్గ సంగాల, బొజ్జనాయునిపేట, గ్రామాల్లో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు ప్రారంభించారు. గ్రామానికి 3 కి.మీ.ల దూరంలోని బుగ్గ వద్ద పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్

ఎంపీపీగా లక్ష్మిదేవి ఏకగ్రీవ ఎన్నిక

- పరిశీలించిన జేసీ


ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

వెల్దుర్తి/టౌన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలాధ్యక్షురాలిగా ఎల్.బండ ఎంపీటీసీ లక్ష్మిదేవి ఏకగ్రీవంగా ఎన్నియక్యారు. గురువారం ప్రిసైడింగ్ అధికారి తులసీదేవి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు జేసీ బి.నవ్య ఎన్నికలను పరిశీలించారు. లక్ష్మిదేవిని, వెల్దుర్తి ఎంపీటీసీ రవిరెడ్డి, చెరుకు లపాడు ఎంపీటీసీ రాజేశ్వరి బలపరచారు. వైసీపీకి చెందిన 14 ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్ మద్దతు తెలపడంతో లక్ష్మిదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జేసీ నవ్య, ప్రిసైడింగ్ అధికారి తులసీదేవి ప్రకటించి, ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నూతన ఎంపీపీ మండలాభివృద్ధికి కృషిచేస్తానని ప్రమాణ స్వీకారం చేశారు.

ఉప సర్పంచ్‌గా రామాంజనేయులు

మండలంలో బొమ్మిరెడ్డిపల్లె గ్రామ ఉప సర్పంచ్‌గా రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రిసైడింగ్ అధికారి రవికిశోర్ ఆధ్వర్యంలో ఐదుగురు మెంబర్లు మద్దతు ఇవ్వడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకుడు సుబ్బరాయుడు రామాంజనేయులును అభినందించారు.

ఎమ్మెల్యేను దూషించడం సరికాదు

ఆదోని టౌన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణాభివృద్ధికి శ్రమిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథిని దూషించడం సమంజసం కాదని ఆ పార్టీ మహిళా మోర్చా నాయకురాలు నూర్జహాన్ అన్నారు. గురువారం మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధఃగా ఎమ్మెల్యే అసెంబ్లీలో పట్టణ సమస్యలపై గళం వినిపించారని తెలిపారు. కోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు రహదారిని ఆక్రమించిన గుడిసెలను తొలగిస్తుంటే ఎమ్మెల్యేను దూషించడం పద్ధతి కాదన్నారు.


మాట్లాడుతున్న నూర్జహాన్

భాస్కర్ ఎన్నికపై హర్షం

ఆదోని అగ్రికల్చర్ , మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ప్యాప్టో (ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ ఎన్నిక పట్ల చంద్రశేఖర్, జయరామ్, కేశన్న, హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర నాయకులు ప్రకాశ్ రావు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై ఏప్రిల్ 2న కలెక్టరేట్ ముట్టడిని జయ ప్రదం చేయాలని కోరారు.

ఎంపీపీగా రామాంజనమ్మ

తుగ్గలి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలాధ్యక్షురాలిగా శభాష్‌పురం ఎంపీటీసీ రాచపాటి రామాంజనమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయారు. గురువారం ఎన్నికల అదికారి అజయ్ కుమార్ ఎన్నికను నిర్వహించారు. 17 మంది ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు ఉండగా, 16 మంది ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరరం నూతన ఎంపీపీ రామాంజనమ్మ, భర్త హనుమంతును సన్మానించారు. ఎంపీడీవో విశ్వమోహన్, వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి, ఎర్రనాగప్ప, కోఆప్షన్ మెంబరు చాంద్‌బాషా, మోహన్ రెడ్డి, జగన్నాథరెడ్డి, నాగభూషణం రెడ్డి, జిట్టా నగేష్ ఉన్నారు.



ప్రమాణంపై స్పందించరేం?

ఆదోని అగ్రికల్చర్ , మార్చి 27 (ఆంధ్రజ్యోతి): చైర్‌పర్సన్ నియామకంలో భారీ మొత్తం చేతులు మారిన విషయంలో ఉరుకుంద ఆలయంలో ప్రమాణం చేయాలన్న సవాల్‌పై ఇంతవరకు స్పందించలేదని చైర్‌పర్సన్ వాల్మీకి శాంత ప్రశ్నించారు. గురువారం దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతూ తాను పదవి చేపట్టినా కారు, సిబ్బంది, సెల్ ఫోన్ ఇతర సౌకార్యాలను తీసుకోలేదన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామ్ భీమ్ నాయుడు, సీతారామన్న ఉన్నారు.

నవరత్నాల రథంపై ప్రహ్లాదరాయలు



నవరత్నాల రథాన్ని లాగుతున్న భక్తులు

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు నవరత్నాల రథంపై విహరించారు. గురువారం త్రయోదశి శుభ దినాన్ని పురస్కరించుకుని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పూజలు నిర్వహించారు. నవరత్నాల బంగారు రథంపై ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు.

● రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం సందడిగా మారింది. గురువారం దక్షిణాది రాష్ట్రాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, ప్రధాన రహదారులు, మధ్వమార్గ్ కారిడార్, రాఘవేంద్ర సర్కిల్, తుంగభద్ర నదీతీరం భక్తులతో కోలాహలంగా మారింది.

30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

పెద్దకడుబూరు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పెద్దకడుబూరులో 30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, మండల కమిటీ సభ్యులుదేవదాసు, ఈరన్న, హనుమంతులు డిమాండ్ చేశారు. గురువారం ఆదోని-పెద్దకడుబూరు ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పెద్దకడుబూరులో 30 పడకల ఆస్పత్రి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రామన్న, వెంకటేశులు, టిప్పు సుల్తాన్, రేణుకారెడ్డి పాల్గొన్నారు.

అక్రమాలను అరికట్టాలి

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో జరిగే అక్రమాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఖాదర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో పెద్ద ఎత్తున అక్రమ అడ్మిషన్లకు, తప్పుడు ప్రచారాలకు తెరలేపాయన్నారు. ఈ సమావేశంలో దస్తగిరి, సమీర్, రవి, మహేష్, వీరేష్ పాల్గొన్నారు.

గంజహళ్లిలో ఇసుక ట్రాక్టర్ సీజ్

గోనెగండ్ల, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంజహళ్లి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. గంజహళ్లి దగ్గర ఉన్న హంద్రీనది నుంచి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో హంద్రీనదిలో కాపుకాచి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేయడమే గాక ట్రాక్టర్ యజమాని షేక్షావలి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సీఐ మాట్లాడుతూ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జనసేన పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గురువారం సామాజికవేత్త అల్‌ఫ్రెడ్ రాజు, పట్టణ ఏ ఎస్ఐ కిష్టప్ప నాయక్ ప్రారంభించారు. ఈ చలివేంద్రాలు తాలుకా జనసేన పార్టీ, మెగా పవర్‌స్టార్ ప్యాన్స్ సమితి అధ్యక్షులు బీసీ నాగరాజు, పవన్ కుమార్‌లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ మధుబాబు, బీజేపీ శివ, హెచ్ఎం క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

మంత్రాలయంలో యథేచ్ఛగా కబ్జా

● సీసీ రోడ్డుపైనే బోరు
● పంచాయతీ స్థలంలోనే లాడ్జీకి మెట్లు
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రామచంద్రనగర్‌లో లక్ష్మీనారాయణశెట్టి అనే వ్యక్తి తన ఇంటి కోసం అనుమతి తీసుకుని ఏకంగా ఇంటినే లాడ్జీగా మార్చేశాడు. ఇందుకు అవసరమైన అనుమతులు తీసుకున్నప్పటికీ నీటి అవసరాల కోసం గతంలో పంచాయతీ డబ్బులతో వేసిన బోరునే శుభ్రపరిచి తన లాడ్జీకి మోటారు బిగించి నీటిని సరఫరా చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. లాడ్జీకి పంచాయతీ స్థలంలోనే మెట్లను నిర్మించారు. మురుగు కాలువలపై మెట్లు కట్టుకుని యథేచ్ఛగా లాడ్జీ నిర్మాణం కొనసాగుతుండటం, సీసీ రోడ్డు మధ్యలోనే బోరు ద్వారా లాడ్జీకి నీటి సరఫరా చేసుకోవడంపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి అక్రమంగా బోరు కనెక్షన్ పంచాయతీ స్థలంలో వేసుకున్న మెట్లను తొలగించాలని కోరుతున్నారు.



పంచాయతీ స్థలంలో ఏర్పాటు చేసిన లాడ్జీ మెట్లు



రామచంద్రనగర్‌లో సీసీ రోడ్డుపైనే లాడ్జీలో నీటి కోసం బోరు దించుతున్న దృశ్యం

మెట్లను, బోరును తొలగిస్తాం



రామచంద్రనగర్‌లో కందుకూరు లక్ష్మీనారాయణ శెట్టి అనే వ్యక్తి ఇంటి స్థలానికి ఆమోదం పొంది.. దానిపైన మూడంతస్తుల లాడ్జీ నిర్మించారు. లాడ్జీ నిర్మాణానికి అనుమతులు తీసుకున్నా.. తాగునీటికి, నీటి సరఫరాకు అనుమతులు లేవు. గతంలో పంచాయతీ నిర్మించిన బోరుకే తన సొంత మోటారు తెచ్చుకుని బిగించుకోవడం, మురుగు కాలువలపై లాడ్జీకి పైఅంతస్తుకు మెట్లు వేసుకోవడాన్ని వెంటనే తొలగిస్తాం.

- జీవీ నాగరాజు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, మంత్రాలయం

ఇంకా ఎన్నాళ్లు ఆగాలి..

స్థలాల్లో ఇళ్లు నిర్మించునేందుకు చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): సొసైటీ సభ్యులకు స్థలాలు ఇచ్చి పదేళ్ల అయినా ఇళ్లు నిర్మిచుకునేందుకు అనుమతులు ఇవ్వలేదని చేనేత సహకార సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని ది ఎమ్మిగనూరు చేనేతసహకార సంఘం జనరల్ బాడీ సమావేశం పర్సన్ ఇన్‌చార్జి నాగరాజరావు అధ్యక్షతన జరిగింది. సంఘం సభ్యులు మాట్లాడుతూ సభ్యులకు గతంలో స్థలాలు ఇచ్చేందుకే అప్పటి ఛైర్మన్ రఘునాథ్ పదేళ్ల చేశాడు. మూడు సెంట్లు స్థలం అని రెండు సెంట్లు ఇచ్చి మోసం చేశాడన్నారు. పదేళ్ల గడుస్తున్నా ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని, అధికారులు లేఅవుట్ లేదని, రోడ్ల విస్తీర్ణం సరిగా లేవని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా మంది సభ్యులు మృతి చెందారని, మీరు స్పందించి చర్యలు తీసుకోకపోతే స్థలాలు ఇచ్చి ప్రయోజనం లేకుండా పోతుందని పర్సన్ ఇన్‌చార్జీ నాగరాజరావు ఎదుట వాపోయారు. అలాగే మృతిచెందిన సభ్యుల దహన సంస్కారాల కోసం రూ.పదివేలు ఇవ్వాలని, నూలు సైజు సరిగా లేదని దీన్ని పరిశీలించాలన్నారు. నాగరాజరావు మాట్లాడుతూ సంఘం దాదాపు రూ. 6కోట్లు నష్టంలో ఉందన్నారు. నష్టాల్లో ఉన్నప్పటికీ సభ్యులకు ఇవ్వాల్సినవన్ని ఇస్తున్నామన్నారు. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ రూ. 18 లక్షలు మంజూరు చేయించామన్నారు. సభ్యులు కోరిక మేరకు ఉగాది అడ్వాన్స్ రూ. 1000లు ఇవ్వాలని ఆదేశించామన్నారు. అడ్వాన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక స్థలాల విషయానికి వస్తే.. సంఘానికి ఎక్కడెక్కడ ఎంత మేర ఆస్తులు ఉన్నాయో వాటి వివరాలను తెలుసుకునేందుకు సర్వే చేయిస్తున్నామన్నారు. ఇంటి స్థలాలు లేని వారు ఎవరైన సభ్యులు ఉంటే దరఖాస్తులు ఇస్తే వాటిని స్థానిక తహసీల్దార్‌కు ఇచ్చి స్థలాలు మంజూరయ్యే విధంగా చూస్తామన్నారు. ప్రభుత్వం చేనేతల కోసం ఇస్తున్న 200 యునిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సమావేశంలో సంఘం సిబ్బంది తీర్థాచారి, సభ్యులు పాల్గొన్నారు.



ఇళ్లు నిర్మించుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఏడీహెచ్‌ను కోరుతున్న సొసైటీ సభ్యులు

నీటి కుంటలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): నీటి కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తెలిపారు. గురువారం మండలంలోని కొటేకల్లు గ్రామంలో రైతు మేకల తిమ్మప్ప ఏర్పాటు చేసుకున్న నీటి కుంటను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట కుంటల్లో నిల్వ ఉన్న నీటితో రైతులు మంచి పంటలను సాగుచేసుకొని ఆర్థికాభివృద్ధి చెందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి శ్రీవాణి, నాగరాజు, జగదీష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి



చెక్కు అందజేస్తున్న రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాధవరంలో కౌతాళం మండలం కుంబలూరు క్యాంప్ చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సత్యరాజు కాలు ఆపరేషన్‌కు సంబంధించి ముందుగానే రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సాగు, తాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లెపాడు ముత్తు రెడ్డి, రామిరెడ్డి, చిన్న, నాడిగేని తాయన్న, మారుతి, పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌పై చేనేత కార్మికుల హర్షం

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు భరణి,కాలప్పకృష్ణ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కల్పిస్తూ జీవో నెంబర్ 44ను ప్రభుత్వం విడుదల చేయడం వల్ల చేనేత ఇళ్లకు 200 యూనిట్లు, 500 యూనిట్లు ఇవ్వడం వల్ల 93వేల మంది చేనేత కార్మికులకు, 10534 మగ్గాలకు లబ్ధి చేకురుతుందన్నారు. కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు గోవిందు,రాముడు,తిమ్మప్ప, శ్రీనివాసులుపాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి సారించండి

మంత్రాలయం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో తాగునీటిపై సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకట్రాముడు అన్నారు. గురువారం మండలంలోని చెట్నహళ్లి, రచ్చుమర్రి గ్రామాల్లో తాగునీటి సమస్యను ఆరా తీశారు. వారు మాట్లాడుతూ తాగునీటి సమస్య ఎదురైతే వెంటనే అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు బెస్త ఆంజనేయులు, మేకల సుజాత, నారాయణ పాల్గొన్నారు.

వందశాతం ఆస్తిపన్ను వసూలు చేయాలి: కమిషనర్

ఎమ్మిగనూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను వసూలు వందశాతం చేయాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవలం ఐదురోజులు మాత్రమే సమయం ఉందని, నిర్ధేశించిన లక్ష్యం మేరకు ఆస్తిపన్ను, నీటి పన్ను వసూళ్లు సాధించాలన్నారు. అలాగే ఆస్తిపన్నుపై వడ్డీమాఫీ ఈనెలతో ముగుస్తుందని, దీంతో ప్రజలకు అవగాహన కల్పించి వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి అస్లాం, ఆర్ఐ సూరిబాబు, షేక్షావలి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కార్గో వాహనం తయారీ

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రకోట సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈఈఈ నాలుగో సంవత్సరం విద్యార్థులు విద్యుత్ కార్గో వాహనాన్ని తయారు చేసినట్లు ప్రాజెక్టు విభాగ అధ్యాపకులు డాక్టర్ చితాంబరయ్యశెట్టి, అమీర్ ఖురేషి, సొహైల్, రమేష్‌బాబులు తెలిపారు. గురువారం విద్యార్థులు తయారు చేసిన వాహనాన్ని వారు పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28 మంది విద్యార్థులు కలిసి చివరి సంవత్సరం ప్రాజెక్టులో భాగంగా ఈ వాహనాన్ని తయారు చేశారన్నారు. ఈ వాహనానికి నాలుగు గంటలు రీచార్జ్ చేస్తే 40 కి.మీ మేర ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ వాహనాన్ని తయారు చేసేందుకు రూ.1,25,000 ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ అభినందించారు. కార్యక్రమంలో నందకిశోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ విద్యార్థులు తయారు చేసిన విద్యుత్ కార్గో వాహనంతో అధ్యాపకులు, విద్యార్థులు



వేలంలో పంచాయతీకి పెరిగిన ఆదాయం

కౌతాళం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని హల్వితోపాటు మండల కేంద్రమైన కౌతాళం మేజర్ పంచాయతీకి నిర్వహించిన వివిధ రకాల వేలం పాటలను గురువారం ఆదోని డీఎల్పీవో నూర్జహన్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. హల్వి గ్రామ పంచాయతీకి సంబంధించిన బండిమెట్ట వేలం పాటకు నిర్వహించిన వేలం పాటలో గ్రామానికి చెందిన దర్గా ఖాదర్ బాషా రూ.8,38,000లకు సొంతం చేసుకున్నారు. గత ఏడాది బండిమెట్ట రూ.4.71లక్షలకు పోగా ఈ ఏడాది పంచాయతీకి రూ.3,67,000 ఆదాయం పెరిగింది. వారపు సంతను గత ఏడాది 14,500కు పాడగా ఈఏడాది మారెన్న రూ.16,500లకు సొంతం చేసుకున్నారు. కౌతాళం పంచాయతీకి నిర్వహించిన బండిమెట్టకు గత ఏడాది రూ.3,31,750లకు పాడగా ఈఏడాది శంకబేరి రాజు రూ.11,70,000 సొంతం చేసుకున్నారు. కబేళాను గత ఏడాది రూ.33 వేలకు పాడగా ఈసారి ఎరిగేరి నబమ్మ రూ.1,05,000 సొంతం చేసుకున్నారు. దినసరి మార్కెట్‌ను గత ఏడాది రూ.13,875లకు పాడగా ఈసారి ఎరిగేరి నబమ్మ రూ.15వేలకు పాటను సొంతం చేసుకుంది. గత ఏడాది కన్న పంచాయతీకి రూ.9,03,875లు ఆదాయం పెరిగింది. ఈ వేలం పాటలు ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 30, 2026 వరకు అమలులో ఉంటుందని డీఎల్‌పీవో తెలిపారు. ఈ వేలం పాటలలో ఈఓపీఆర్డీ యోగేశ్వరరెడ్డి, కౌతాళం పంచాయతీ కార్యదర్శి ప్రకాశం, కార్యదర్శులు శివయ్య, గ్రామ సర్పంచ్‌లు పాల్‌దినకరన్, క్రాంతి పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సీఐ అశోక్ కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



వేలం నిర్వహిస్తున్న అధికారులు

టీడీపీ జెండా ఎగురవేయాలి

కోసిగి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 29న గ్రామ గ్రామాన టీడీపీ జెండా ఎగురవేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి అన్నారు. గురువారం కోసిగిలో టీడీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సమితిలో టీడీపీ కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కుటుంబ సాధికారిత సమితి పని చేయాలని, అందుకు సంబంధించిన ఓటరు లిస్టులను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ జెండాలను నాయకులు కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్ఞానేష్, మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణ, చింతలగేని నర్సారెడ్డి, ఖలందర్, నరసింహులు, అయ్యప్ప, ఉప్పలపాటి అర్జున్, వెంకటేశ్, హనుమంతు, నరసన్న, గాలెం వీరేష్, అయ్యప్ప, తదితరులు ఉన్నారు.

నేడు ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయం ముందు భాగంలో నిర్వహిస్తున్నట్లు ఉపాధి ఏపీవో శ్రీనివాసరెడ్డి, ఈసీ శ్రీనివాసులు తెలిపారు. వారు గురువారం మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 21 నుంచి 2024 మార్చి 31 వరకు మంత్రాలయం మండలంలోని 20 గ్రామాల్లో జరిగిన పనులను ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామాల్లో పర్యటించి సామాజిక తనిఖీ చేశారు. ఇందులో జరిగిన నివేదికను శుక్రవారం ఉదయం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో రాధ అధ్యక్షతన డ్వామా అధికారులు, ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు పాల్గొంటారని, ఇందుకు సంబంధించిన అధికారులు ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు.



జాబ్ మేళాలో 10 మందికి ఉద్యోగాలు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో 10 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బుధవారం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 34 మంది నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో అమర్‌రాజా గ్రూప్,ఐరప్ క్రెడిట్ క్యాపిటల్,సింధూజా ప్రైవెట్ లిమిటెడ్ తదితర కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా 10మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

3 నుంచి జిల్లా స్థాయి బీవీ స్మారక క్రికెట్ పోటీలు

గోనెగండ్ల, మార్చి 27(ఆంధ్రజ్యోతి): వేముగోడు, తిప్పనూరు గ్రామాలు నాయకులు శ్రీరామ నవమి సందర్భంగా వేముగోడులో జిల్లా స్థాయి బీవీ స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ఏప్రిల్ 3 నుంచి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిసున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 30,016. రెండో బహుమతి రూ. 20,016. మూడవ బహుమతి రూ. 10,016 అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 31వ తేదీలోపు రూ. 600 ప్రవేశరుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8142381716, 6303932 269 లను సంప్రదించాలని సూచించారు.

పెద్దమర్రివీడు గ్రామ వాసికి డాక్టరేట్

గోనెగండ్ల, మార్చి 27(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామానికి చెందిన ఈడిగ లింగప్ప తమిళనాడులో సవిత యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పెద్దమరివీడు గ్రామానికి చెందిన ఈడిగ హనుమన్న కుమారుడు ఈడిగ లింగప్ప గత కొంత కాలంగా హైదరాబాద్‌లోని మాల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, హెచ్‌వోడీగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే తమిళనాడు రాష్ట్రంలోని సవిత యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, రీసర్చ్ ఇన్ ఐడెంటిపికేషన్ ఆఫ్ బోన్యూజింగ్ ఎంఆర్ఐ, క్లాసిఫికేషన్ యూజింగ్ టెక్నీ పైన పరిశోధలను 2024 డిసెంబరు 7 తేదీ వరకు చేశాడు. దీంతో 2025 మార్చి 18న యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ వీరయ్య చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందకున్నారు.. దీంతో గురువారం పెద్దమరివీడు గ్రామంలో ఈడిగ లింగప్ప కుటుంబసభ్యులు, స్నేహితులు మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

రోడ్డుకు అడ్డుగా బండలు పాతారు

● పంచాయతీ అధికారులకు కాలనీవాసుల ఫిర్యాదు

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి) : మంత్రాలయంలోని సుజయీంద్ర నగర్‌లో రోడ్‌కు అడ్డంగా కొంతమంది బండలు పాతి కబ్జాకు గురిచేశారని ఆకాలనీకి చెందిన చంద్రిక, తంబి రామవేంద్ర, రవికులకర్ణి, ఎంఆర్ రజనీ, మోహన్‌రావు ఈవోఆర్‌డీ ప్రభావతిదేవి, పంచాయతీ కార్యదర్శి బీవీ నాగరాజు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యలకు ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం పంచాయతీ కార్యాలయానికి చేరుకొని తమకు రాకపోకలకు దారిలేకుండా చేశారని ఆరోపించారు. కొంతమంది అధికారపార్టీకి చెందిన నాయకులు రోడ్ స్థలాన్ని కబ్జాచేసి అడ్డంగా బండలు పాతి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి: ఏఐఎస్ఎఫ్

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ చేశారు. గురువారం మంత్రాలయం జగ్జీవన్‌రామ్ విగ్రహం ముందు ఆర్ఐవో గురువయ్య శెట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆర్ఐవోను కోరితే.. ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదన్నారు. ఆర్ఐవో చేసిన అవినీతి అక్రమాలపై సీబీఐ, సీఐడీలతో విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, శేఖర్, శివ, రవి, రాజు, మహేం ద్ర, భాస్కర్, నవీన్, హరి పాల్గొన్నారు.

మఠానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి హైదరాబాదుకు చెందిన శ్రీకాంత్ అనే భక్తుడు రూ.లక్ష అన్నదానానికి విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజరు వెంకటేష్ జోషి, సురేష్ కోనాపూర్ తెలిపారు. గురువారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ.లక్ష నగదును విరాళం ఇచ్చినట్లు తెలిపారు.విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి శ్రీమఠం పండితులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి ఆచార్, నరసింహ దేశాయ్, శ్రీపాద ఆచార్, గిరిధర్‌లు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

గోనెగండ్ల, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్లపాటు ఎంఆర్‌పీఎస్ నాయకుల పోరాట ఫలితమేనని జిల్లా ఎంఆర్‌పీఎస్ ఉపాధ్యక్షుడు మహదేవ్ అన్నారు. గురువారం గోనెగండ్లలో ఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, నూరి, చంద్ర, ఆనందరాజు, గిడ్డయ్య, రాజు, మద్దిలేటి, నాగరాజు, మారెన్న పాల్గొన్నారు.

మహాజన సభను మరోసారి నిర్వహించాలి

ఎమ్మిగనూరు, మార్చి27 (ఆంధ్రజ్యోతి): సహజన్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఎమ్మిగనూరు చేనేతసహకార సంఘం మహాజనసభను నిర్వహించారని, సభను మరోసారి నిర్వహించారని చేనేత సంరక్షణ సమితి నాయకులు రామచంద్రబ సంఘం సభ్యులు శ్రీరాములు, హనుమంతప్పలు గురువారం కోరారు. మహాజనసభకు సంబంధించి ఆడిట్ రిపోర్టు ఇంగ్లీషులో ఉందన్నారు. సంఘం సభ్యులు నిరాక్షరాస్యులని, అంతేగాక 15 రోజుల ముందుగానే ఇవ్వకుండా ఒకరోజు ముందు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. సంఘానికి పాలకవర్గం లేకపోవటం, రెగ్యులర్ సెక్రటరీ కూడా లేరన్నారు. ఏడీహెచ్ నాగరాజారావు నిర్వహించారని డైరెక్టర్లు లేని కారణంగా ఇది చెల్లుబాటు కాదన్నారు. అందుకే మరోసారి నిర్వహించాలని కోరుతున్నామన్నారు. సంఘం సభ్యులు ఎదర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

మురుగును తొలగించారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మంత్రాలయం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని వి.తిమ్మాపురం గ్రామంలో రోడ్లపై పారుతున్న డ్రైనేజీలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈనెల 24న ఆంధ్రజ్యోతిలో 'మురుగుదారులు' అనే శీర్షికన ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో రాధ, ఈవోఆర్‌డీ ప్రభావతిదేవి, గ్రామ సర్పంచ్ వీరారెడ్డి, కార్యదర్శులు వీరేష్ స్పందించి మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.